# కర్నూలు । నంద్యాల వార్త

25 అక్టోబర్ , 2023 బుధవారం పేజీలు 4


## దేవిశరన్నవరాత్రి వేడుకలను మరింత గొప్పగా నిర్వహిస్తాం

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్**



**కర్నూలు విద్య, అక్టోబరు 24,ప్రభాతవార్త:** నగరంలోని హోటల్ మౌర్య ఇన్ పరిణయ ఫంక్షన్‌హాల్‌లో టీజివి కళాక్షేత్రం గీతా ప్రచార సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవిశరన్నవరాత్రుల ఉత్సవ మండపాల ముఖ్య నిర్వాహకుల సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్ మాట్లాడుతూ ఈనెల 25 బుధవారం నగరంలోని సంకల్‌బాగ్ వద్ద వున్న దుర్గాఘాట్‌లో దేవిశరన్నవరాత్రుల సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాని ్న ఘనంగా నిర్వహిస్తున్నటు ్ల తెలిపారు. దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దుర్గామాత విగ్రహానిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. 1974లో పేపర్ మిల్లు ఏర్పాటు చేసేందుకు కర్నూలు వచ్చిన తాను అప్పట్లోనే హైదరాబాద్‌లో మాదిరి కర్నూలుట గణేష్ మహోత ్సవాలు నిర్వహించేందుకు మిత్రులతో మొదలుపెట్టామని చెప్పారు. ఆలాగే శ్రీశైలం లో శివాజీ మెమోరియల్ సెంటర్ ఏర్పాటుతో పాటు స్విమింగ్‌పూల్ తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేపట్టామని తెలిపారు. నగరంలో గీతా ప్రచార సంఘం ద్వారా అప్పట్లోనే ప్రవచనాలు చెపె ్ప కార్యక్రమాలు నిర్వహించా మని తెలిపారు. విజయవాడలో దేవిశరన్నవ రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని వాటిని స్ఫూర్తిగా తీసుకొని కర్నూలు కూడ దేవిశరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామని వివరించారు. నగరంలో 9 రోజుల పాటు అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి అనంతరం ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం అనవాయితీగా వస్తుందని వివమరించారు. ఈకార్యక్రమంలో పాలుపంచుకున్న ..

2లో

---

## పంచలింగాల చెక్ పోస్టు తనిఖీ..

**: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో ప్రత్యేక నిఘా ఉంచాలి..**

**– జిల్లా ఎస్పీ.**

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ రాష్ట్ర సరిహద్దు దగ్గర ఉన్న కర్నూలు జిల్లా, పంచలింగాల చెక్ పోస్టును జిల్లా ఎస్పీ కృష్ణకాంత సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆంధ్ర, తెలంగాణ బార్డర్ చెక్ పోస్టులలో ఓటర్ల ను ప్రభావితం చేసే నగదు , మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, అనుమతులు లేకుండా సరఫరా చేసే ఇతర వస్తువులు అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని, చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐలు ప్రసాద్, శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలుకా సిఐ శ్రీరామ్, ఎస్సైలు, సెబ్ పోలీసులు ఉన్నారు.



---

# నందివాహనంపై ఆది దంపతులు..!

**: శ్రీభ్రమరాంబాదేవి అలంకారంలో అమ్మవారు**

**శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరిగిన దసర మహోత్సవాలు చివరిరోజైన మంగళవారం నాడు ఉదయం మండపారాధనలు, కలశార్చనలు, జపానుష్టానాలు,విశేష కుంకుమార్చనలు, ఉపాంగహవనములు, చండిహోమం, రుద్రహోమం నిర్వహించబడ్డాయి.**



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టో బర్24,ప్రభాతవార్త**

**పూర్ణాహుతితో ముగిసిన ఉత్సవాలు:** ఉత్సవాలలో భాగంగా శ్రీ అమ్మవారి యాగశాలలో చండీయాగ, పూర్ణాహుతి,శ్రీ స్వామివారి యాగశాల నందు రుద్రయాగపూర్ణాహుతి నిర్వహించబడ్డాయి. తరువాత కలశోద్వాసన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు,పలు సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమ గుండంలోకి ఆహుతిగా సమర్పించడం జరిగింది. తరువాత మల్లికాగుండం వద్ద చండీ శ్వరస్వామి వారికి అవబృథ స్నానం జరిపించ బడింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాదికారి డి. పెద్దిరాజు, ధర్మకర్తలమండలి సభ్యులు మఠం విరుపాక్ష య్యస్వామి, ఎం. విజయలక్ష్మి, మేరాజోత్ హను మంతునాయక్, ఓ. మధుసుదన్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు తన్నీరు ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు. ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, అద్యాపక(స్థానాచార్యులు), అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి ఐ. ఎన్. వి మొహన్, ఆలయ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీభ్రమరాంబాదేవి అలంకారం:** ఈ నవరాత్రి మహోత్స వాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా సాయంత్రం శ్రీఅమ్మవారి ఉత్స వమూర్తిని శ్రీభ్రమారాంబాదేవి స్వరూపంలో (నిజాలంకరణ) అలంకరింపజేయడం జరిగింది. అష్టభుజాలు కలిగిన ఈ దేవి శూలం, బాకు, గద, ఖడ్గం, విల్లు, డాలు, పరిఘ మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చారు.

**నందివాహనంపై ఆది దంపతుల విహారం:** ఈ ఉత్స వాలల్లో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా మంగళవారంనాడు నంది వాహనసేవ జరిపించ బడింది. ఈ వాహనసేవలలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్స వమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి నంది వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి. అనంతరం నందివాహనాధీశులైన స్వామివారిని, అలంకీకృత శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారి ఉత్స వరులను ఆలయ ఉత్స వంలో



మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భజంత్రిలు, వివిధ జానపద కళారూపాలు ప్రదర్శన నడుమ ఊరేగించారు. ఆలయ ఉత్స వంలో దేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు దంపతులు, ట్రస్టుబోర్డు సభ్యులు, అర్చకస్వాములు, అదికారులు, భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను తిలకించి పునితులైయా ్యరు.

**శాస్త్రోక్తంగా శమీపూజ:** విజయదశమి పర్వదినాన్ని పురస ్కరించుకుని సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని శాస్త్రోక్తంగా శమీ వృక్షము వద్దకు తోడ్కోని రావడం జరిగింది. తరువాత శమీవృక్షము వద్ద ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి.

**తెప్పోత్స వం:** దసర మహోత్స వాలను పురస్కరించుకొని సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు తెప్పోత్స వం నిర్వహిచడం జరిగింది. ఆలయ పుష్కరిణీ వద్ద ఈ తెప్పోత్స వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

---

# భయం..భయం..!



- కలవరపెడుతున్న చిరుతలు..
- శ్రద్దచూపని అటవీ అధికారులు..
- కోసిగిలో అధికమైన చిరుతపులుల సంచారం..
- జీవాల మృత్యువాతతో తీవ్రంగా.. నష్టపోతున్న రైతులు

**కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన కోసిగిలో చిరుతల సంచారం కలవరపెడుతోంది.. దీంతో ఈ ప్రాంత రైతులకు, పొలాలలో పనిచేసే వారికి కనుకు పట్టని పరిస్థితి నెలకుంది..ప్రదానంగా కోసిగి చుట్టుఉన్న మూడు కొండల సమీపంలో ఉంటున్న రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది.. గత రెండు సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో చిరుతలు సంచారం కొనసాగిస్తున్నప్పటికి అటవీ అధికారులు వీటిపై దృష్టి సారించకపోవడం విశేషం..గత నెల రోజుల నుండి చిరుతల జన సంచారంలోకి వస్తుండడంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు.. గతంలో పది గొర్రెలను, పది మేకలను, మూడు ఆవులను, ఆవుదూడలు చిరుత పులుల పంజాలకు గురై మృత్యువాత పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోతూ భయంతో వణికిపోతున్నారు"..**

2లో



**కోసిగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**

కోసిగి ప్రాంతంలో చుట్టూ కొండలు ఉన్నాయి.. తిమ్మప్ప కొండ, రంగప్ప కొండ, బసవన్న కొండలు ఉన్నాయి.. ఈ ప్రాంతంలో చిరుత పులులు సంచారం చేస్తూ పొలాల్లో విడిదిగా ఏర్పాటు చేసుకున్న గొర్రెలను, మేకలపై దాడి చేస్తూ తన పంజాలతో వాటిని చంపుతున్నాయి.. దాదాపుగా రెండు సంవత్స రాలుగా ఈ కోసిగి ప్రాంతంలో పులుల సంచారి పశువులపై దాడులు వంటి సంఘటనలు జరుగుతూనే వస్తున్నాయి..గతంలో పశువుల కాపరులకు ఈ చిరుతలు ఎదురుపడి పశువులపై దాడి చేసేందుకు ప్రయత్నించగా..

---

## దేవరగట్టు... బన్ని జైత్రయాత్రకు.. వేళాయెరా..!

- సమరానికి సిద్దమైన దేవరగట్టు
- 1100మందితో భారీగా మోహరించిన పోలీస్ బందోబస్తు





**రాష్టంలో ఎంతో ప్రసిద్దిగాంచిన హొళగుంద మండలంలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. ప్రతి ఏడాది విజయదశమి పండుగను పురస్కరించుకుని మంగళవారం అర్థరాత్రి శ్రీ మాలమ్మకు మల్లేశ్వరుడికి కళ్యాణం నిర్వహించ నున్నారు. అనంతరం జైత్రయాత్ర కొనసాగనుంది. పెద్దసంఖ్యలో భక్తులు దుర్రుగొబరక్.. బహుపరాక్.. అంటూ బన్ని జైత్రయాత్ర నిర్వహించనున్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు రాష్ట నలుమూలల నుండే కాక పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి లక్షలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ వేడుకలో పాల్గొంటున్నారు.**

**ఆలూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** ఈ బన్ని ఉత్స వాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్‌లు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో పలుమార్లు సమీక్షలు జరిపి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదోని, పత్తికొండ, నంద్యాల, కర్నూలు, మంత్రాలయ ం, డోన్ తదితర ప్రాంతాలకు చెందిన డిఎస్పీలు, ఎస్ఐలతో కలిపి 1100మంది సివిల్ పోలీసులు, మహిళా పోలీసులు, ప్రత్యేక బలగాలు బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే స్పెషల్ పార్టీ పోలీసులతో దేవరగట్టు ప్రాంతాన్ని గట్టి నిఘా ఏర్పాటు చేయనున్నారు. అల్లర్లకు పాల్పడే వారిని గుర్తించడానికి 100కుపైగా సిసి కెమెరాలు, 600 ఎల్ఈడి లైట్లు, డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించనున్నారు. గాయపడిన భక్తులు బన్ని ఉత్స వాల్లో ఎక్కువ శాతం నాటుసారా, మద్యం సేవించిన వారే ఉన్నారు. మద్యం మత్తులో రింగుకర్రలు తగిలి గాయాలపాలై వారున్నారు. వారికి హెల్త్ క్యాంపులో ప్రథమ చికిత్స అందచేశారు. ఉత్స వమూర్తుల జైత్రయాత్రలో దట్టమైన అడవిలో సుమారు 7కి.మీల పరిధిలో ఉన్న ముళ్లబండ పాదాలగట్టు మీదుగా రాక్షసపడి గుడ్డు వద్దకు చేరుకున్నారు. భయంకరమైన వాతావరణంలో కంచ బీరవంశానికి చెందిన బసవరాజు అనే గొరవయ్య తన ఎడమకాలి పిక్కల నుండి దిగ్బంధం గుచ్చుకుని వచ్చిన రక్తాన్ని మణిమల్లాసురుగా పిలిచే రాక్షస గుడ్లకు సమర్పించారు. అక్కడ నుండి మాలమల్లేశ్వరుడి ..

2లో

---

## ఆత్మకూరు ప్రైవేట్ హాస్పిటల్ లో.... నర్సు ఆత్మహత్య..?

- : విచారణ చేపట్టిన ఆత్మకూరు ఎస్సై
- : సీసీ కెమెరాలు.. పనిచేయటం లేదంటూ బుకాయింపు.
- : పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న బంధువులు.

ఆత్మకూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త.

పట్టణంలో కార్పొరేట్ తరహాలో ప్రైవేట్ వైద్యం అందించే విధంగా చొరవ తీసుకున్న యాజమాన్యం ఆ ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న నర్సులకు రక్షణ కరువైందంటూ బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న నర్సు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఆత్మకూరు ఎస్సై వెంకటనారాయణ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గత మూడు సంవత్సరాల నుండి నర్సుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ఆకస్మికంగా హాస్పటల్లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన నా దృష్టికి రావడంతో వెంటనే సిబ్బందితో కలిసి హాస్పిటల్లోకి వెళ్లి సీసీ కెమెరాలు విచారణ చేయడం జరిగిందని తెలిపారు. మృతికి గల వాస్తవాలను త్వరలోనే విచారణ చేపట్టి వెల్లడిస్తామని ఎస్సై వెంకటనారాయణ రెడ్డి తెలియజేశారు.

---

## ఏపీకి ముఖం చాటేస్తున్న.. ఈశాన్య రుతుపవనాలు..!

**నైరుతిలో వరుణుడు ఏపీలో అంతగా కరుణించలేదు. ఈశాన్యమైనా ఏపీపై దయ తలుస్తుందా..? తమిళనాడు, కేరళలో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. కాని ఏపీలో ఇంకా ఉష్ణోగ్రతలే కొనసాగుతున్నాయి. నైరుతిలో ఏర్పడ్డ వర్షపాతం లోటు ఈశాన్యం తీరుస్తుందా...? ఎప్పటి నుండి ఏపీలో వర్షాలు కురుస్తాయి..? మారిన వాతావరణ పరిస్థితులకు ఎల్‌నినో ప్రభావమే కారణమా..? ఈశాన్య రుతుపవనాల ప్రభావం ఎలా ఉండబోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేసున్నారు**

**నంద్యాల విద్య, అక్టోబరు 24, ప్రభాతవార్త:** రుతుపవనాల సీజన్ అనగానే రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలే వర్షాలు.. తొలకరి పులకరించిన కాలం నుంచి శీతాకాలం మొదలయ్యే వరకు వర్షాలు కురుస్తూ ఉంటాయి. వాటిపైనే ఆధారపడి రైతులు ముందుకెళ్తారు. వేసవి సీజన్ ముగియగానే నైరుతి రుతుపవనాలు సీజన్ ప్రారంభమవుతుంది. జులై నుండి సెప్టెంబరు వరకు నైరుతి సీజన్. ఆతరువాత ఈశాన్య రుతుపవనాల సీజన్ ఆరంభమవుతుంది. అయితే నైరుతిలో దాదాపు దేశవ్యాప్తంగా 75శాతం వర్షాలు కురుస్తాయి. మిగిలిన 30శాతం మాత్రమే ఈశాన్యంలో వర్షాలు పడుతాయి. వాస్తవానికి ఈ ఏడాది జూన్ 1వ తేది నుంచి నైరుతి సీజన్ ముగిసే సమయానికి ఆరుశాతం వర్షపాతం తక్కువగా నమోదైంది. ఇది సాధారణం కంటే 19శాతం తక్కువగా ఉంటున్నట్లు పరిగణిస్తారు నిపుణులు. రాయలసీమ, బీహార్‌లలో సాధారణం కంటే



2లో

తక్కువగాను నమోదు కావడం విశేషం. దేశం మొత్తం మీద 717జిల్లాల్లో సగం వరకు సాధారణ వర్షపాతం నమోదు కాగా... 29శాతం శాతం జిల్లాల్లో వర్షపాతం తక్కువగా నమోదైంది. వాస్తవానికి ఎల్‌నినో ప్రభావం రుతుపవనంలో సీజన్‌పై తీవ్ర ప్రభావం చూపించింది. దీనికి తోడు అరేబియా మహ సముద్రంలో ఏర్పడిన బిపర్ జాయ్ తుఫాను కూడా రుతుపవనాల సీజన్‌లో కొన్ని రాష్ట్రాల్లో వర్షాలపై ప్రభావం చూపించింది. ఏపీపైన..

---

# రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి

**- దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకున్న కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మంగళవారం దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంత్రి గుమ్మనూరు జయరాంకు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా పూలమాలతో స్వాగతం పలికారు. 800అడుగుల ఎత్తైన కొండ గుహల్లో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామిని మంత్రి కాలినడకన వెళ్లి దర్శించుకున్నారు. గట్టుమల్లయ్యల ఆశీర్వాదంతో ఈ ఏడాది వర్షాలు కురవాలని రైతులంతా సంతోషంగా ఉండాలని ధమరుకనాదం వాయించారు. ఆలయ వేదపండితులు మంత్రి జయరాంకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్స వాల్లో కర్రల సమరం కాదు..సాంప్రదాయం ప్రకారం..జరుపుకునే బన్ని ఉత్స వం అన్నారు. రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతున్నారని పేర్కొన్నారు. అలాగే బన్ని ఉత్స వాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని అన్ని శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్స వాలకు లక్షల్లో భక్తులు వస్తున్నారన్నారు. వారందరికి కూడా దేవరగట్టులో అన్ని శాఖల అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 1100మంది పోలీస్ సిబ్బందితో



గట్టి బందోబస్తు చేపట్టారన్నారు. అనంతరం మంత్రి జయరాం, ఆలయ చైర్మన్ శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఆలూరు మార్కెట్‌యార్డు గుమ్మనూరు నారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ కోగిలతోట శేషప్పలను నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల ఆలయ నిర్వాహకులు వీరనాగప్ప, సోము, రామునాయక్‌లు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, హొళగుంద సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున, కోగిలతోట సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు, కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్, కోకన్వినర్ ముద్దటమాగి బీరప్ప, హొళగుంద వైకాపా నాయకులు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

---

## ఆలయ పునర్నిర్మాణానికి శిలాఫలక పూజ..!

**కర్నూలు రూరల్, అక్టోబరు 24, ప్రభాతవార్త**

వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి ఆలయ పున:నిర్మించ దానికి అన్ని అడ్డంకులు తొలగి ఎల్లమ్మ అమ్మవారి దయతో ఆలయ పునర్నిర్మాణం ఇక ఊపు అందుకుం టుందని వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. మంగళవారం ఆలయ నిర్మాణానికి సంబంధించిన రాతిదూలాలకు ఆలయ చైర్మన్ కృష్ణుడు, శిల్పి మహేష్, గార్గేయపురం ప్రసాద్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణుడు మాట్లాడుతూ ఇక అంతా శుభమే జరుగుతుందని అమ్మవారు దినదిన అభివృద్ధి చెందుతున్నందున అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం చేయడం ఎంతో ముఖ్యమన్నారు. భక్తులు వందలు, వేల సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వస్తున్నారని అందువలన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అమ్మవారి భక్తుల సౌకర్యార్థం ఆలయ పునర్ని ర్మాణానికి ప్రముఖ నిర్మాత రాజ్‌కుమార్ సేతుపతి రూ. 2కోట్ల విరాళం ప్రకటించారని ఆయన అన్నారు. దేవాదాయ ధార్మిక శాఖ అనుమతితో దాత రాజ్‌కుమార్ సేతుపతి ఆర్థిక సహకారంతో అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం ప్రారంభం అవ్వడంతో నాచిరకాల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. చైర్మన్‌గా నేను బాధ్యతలు స్వీకరించిన అనంతరం అమ్మవారి ఆలయంలో మంచినీటి సరఫరా ప్రధాన సమస్యగా ఉందని ఆసమస్య పరిష్కారానికి ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ రాజ్యసభ సభ్యుడు, బిజెపి నేత టిజీ వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన తక్షణమే స్పందించి అతని స్వంత ఖర్చులతో రూ. 5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఆలయ పరిసర ప్రాంతాల్లోకి ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అమ్మవారికి భక్తులు విరాళాల రూపంలో ఇచ్చిన డబ్బులతో అమ్మవారికి 90సెంట్ల స్థలాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.



---

## కారును ఢీ కొన్న లారీ..!

- ఒకరు మృతి..నలుగురికి గాయాలు
- కేసు నమోదు చేసిన పోలీసులు





**మంత్రాలయం, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** ఓ లారీ కారును ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందగా నలుగురికి గాయాలయ్యాయి. వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రం, కాంచీపురంకు చెందిన అంబర స్న్(45) తన కుటుంబ సభ్యులు నలుగురితో కలిసి శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కారులో సోమవారం మంత్రాలయం వచ్చారు. అయితే శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనం ముగించుకొని కారులో తమ సొంత ఊరికి వెళుతుండగా మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సమీపంలో ఎదురుగా ఓ లారీ వేగంగా వచ్చి కారును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో అంబర స్న్ అక్కడికక్కడే మృతిచెందగా మిగిలిన కుటుంబ సభ్యులు అయిన గాయత్రి, ఉమా పార్వతి, సూర్య, అలేఖ్య అనే నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని



ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. గాయాలపాలైన నలుగురిని మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిర్లక్ష్యంగా లారీని నడిపిన డ్రైవర్ ఆమోల్ రాథోడ్‌ను అరెస్టు చేశారు. మృతి చెందిన అంబర స్న్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపారు.

# భయం..భయం..!

**(తరువాయి)** పశువుల కాపరులు గట్టిగా కేకలు వేసి, కర్రలతో తరిమి వేసారు.. కానీ పులి సంచారం ఏమి లేదంటూ అప్పట్లో అటవీ శాఖ అధికారులు తేల్చి చెప్పారు.. కానీ గత నెల రోజుల నుండి రెండు రోజులకొక్క సారి చిరుత గొర్రెల మందపై దాడి చేస్తుండడంతో రైతులు, గ్రామ ప్రజల్లో భయం నెలకుంది..ఇదే ప్రాంతంలో మూడు పులులు సంచరిస్తూ పలుమార్లు కనిపించినట్లు పరిసర ప్రాంతాల వాసులు చెబుతున్నారు.. ముఖ్యంగా కొండ ప్రాంతాల సమీపంలో పులుల సంచారం గురించి ఇప్పుడు అందరూ చెప్పుకోవడం జరుగుతోంది.. ఆయా ప్రాంతాలలోని కుక్కలు, కోతులు కనిపించకుండా పోతున్నట్లు కూడా తెలుస్తోంది.. దీన్ని బట్టి చూస్తే పులుల సంచారం తరుచుగా ఉన్నట్లు భావించవచ్చు.. వాస్తవానికి ఈ ప్రాంతాలలో పశువులు, గొర్రెలు, మేకలు కాపర్లు అధికంగా ఉన్న విషయం తెలిసిందే.. ముఖ్యంగా ఆయా గ్రామాలకు చెందిన కుక్కలు అటవీ ప్రాంతంలోను, రోడ్డు సమీపంలోను సంచరించడం గమనించినప్పుడు వాటిని వేటాడి చంపి తినడం కోసం చిరుతపులులు కొండల్లో నుంచి పొలాల్లోకి, మైదానంలోకి వస్తున్నాయనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది.. దీనికి తోడు అటవీ ప్రాంతంలో నీటి సౌకర్యం లేని కారణంగా పులులు నీటి కోసం కూడా గ్రామాల సమీపానికి వస్తున్నాయని తెలుస్తోంది.. దీంతో పలు గ్రామాల ప్రజలు అడవులకు, పొలాల వద్దకు వెళ్లాలంటేనే హడలిపోతున్నారు..

**శ్రద్ధ చూపని అటవీఅధికారులు:**

కోసిగి ప్రాంతంలో చిరుత పులులు సంచారంతో ప్రజలు, రైతులు భయం భయంతో జీవనం కొనసాగిస్తున్నారు.. దీనికి తోడు పశువులను, గొర్రెలను, మేకలను చంపి తింటుండంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు..పులుల సంచారాన్ని సెల్‌ఫోన్‌లో బందించి సోషల్‌మీడియాతో పాటు పలు వార్తా పత్రికల్లో కూడా రావడం జరిగింది.. అయితే ఇంత జరుగుతున్నప్పటికీ అటవిశాఖ అధికారులు మాత్రం ఈ చిరుతపులుల సంచారంపై శ్రద్ధ చూపడం లేదని కోసిగి ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు.. చిరుతపులుల వల్ల తమ జీవాలు మృత్యవాత పడినప్పుడు మాత్రమే రెండుసార్లు అటవీశాఖ అధికారులు తూతూ మంత్రంగా వచ్చారని రైతులకు మేలు చేస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారని బాధితులు వాపోతున్నారు.. చిరుత పులుల సంచార ప్రదేశంలో సీసీ కెమరాలను ఉంచి వాటి కోసం ప్రత్యేక బోన్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారే కానీ ఇంత వరకు ఏమి జరగలేదని రైతులు, ప్రజలు అంటున్నారు.. తాము జీవించేందుకు కూడా భయం భయంగా ఉందని రైతులు తెలుపుతున్నా అటవీశాఖ అధికారుల్లో మాత్రం చలనం లేదు.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అటవీశాఖ అధికారుల చర్యల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నట్లు వారు తెలిపారు.. ఇప్పటికైనా చిరుతపులులను బందించి తమకు ప్రాణ రక్షణ కల్పించాలని ఆయా ప్రాంత రైతులు, ప్రజలు, గ్రామవాసులు కోరుతున్నారు..

# దేవిశరన్నవరాత్రి వేడుకలను మరింత గొప్పగా నిర్వహిస్తాం

**(తరువాయి)** ప్రతిఒక్కరిని అభినందించారు. మనది సనాతన ధర్మ అన్ని వృత్తులను బట్టీ కులాలుగా విడిపోయిన విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలని చెప్పారు. కులాలను పక్కన పెట్టి అందరు ఒక్కటే అన్న భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అయా సామాజిక వర్గాలు వెనుకబడినవారిని ఆదుకోవడం చేయాలని అంతేగానీ కులాలుగా విడిపోయి రాజకీయాలు చేయరాదని చెప్పారు. దుర్గా ఘాట్ వద్ద అడిటోరియంను ఏర్పాటు చేస్తామని చెప్పారు. 25న జరిగే దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విగ్రహాల ఊరేగింపులు వీలైనంత త్వరగా చేపట్టాలని తద్వారా విలైనంత త్వరగా నిమజ్జన కార్య క్రమాన్ని ముగించి అందరు ఇళ్ళకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. దుర్గామాత నిమజ్జన సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు గంగాహారతి కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈకార్యక్రమంలో దాశెట్టి శ్రీనివాసులు, పత్తి ఓబులయ్య, గోరంట్ల రమణ, చంద్రశేఖర్ శర్మ, ఎస్‌కే మహేష్, రామస్వామి, సందడి మహేష్, విఠల్‌శెట్టి, చల్లా దామోదర్‌రెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరగట్టు...బన్ని జైత్రయాత్రకు వేళాయెరా..!

**(తరువాయి)** ఉత్సవమూర్తులను సమీవృక్షం వద్దకు తీసుకెళ్లారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులు కర్రలు,మిగిలిన ఆయుధాలు ఉంచి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమీవృక్షం మీదుగా మాలమల్లేశ్వర ఉత్సవ మూర్తులతో ఎదురు బసవన్న గుడికి చేరుకున్నారు. అక్కడ ఆలయ పూజారి గిరిస్వామి భవిష్యవాణి(కాణికం) వినిపించారు. ఆలయ అర్చకులు గిరిస్వామి బసవన్నగుడిపైకి ఎక్కి దొర్రు గోపరాక్ అంటూ కన్నడ భాషలో భవిష్యవాణిని వినిపించారు. భవిష్యవాణిలో పార్వతిదేవి పరమేశ్వరుడితో ధ్యానం చేస్తుంది..ఈ ఏడాది వర్షాలు అధికంగా కురుస్తాయని..తూర్పు దిక్కు నుండి ఉత్తర దిక్కుకు పార్వతి దేవి సవారి చేస్తారని, పత్తి ధరలు రూ.6600లు పలుకుతుందని జొన్నలు క్వింటం రూ.4400లు అమ్ముడుతాయని 3-6,6-3గా వ్యాపార వాణిజ్య ధరలు పూర్తిగా తగ్గి మళ్లీ పెరుగుతాయని కన్నడ భాషలో భవిష్యవాణి వినిపించారు. అనంతరం ఉత్సవమూర్తులు సింహాసనం కట్ట వద్దకు చేరడంతో బన్ని ఉత్సవాలు ముగిశాయి. అయితే గత 15రోజుల నుండి దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల్లో దేవరగట్టు బన్ని ఉత్సవాలపై అన్ని గ్రామాల్లో అవగాహన కల్పించినా రింగుకర్రలు కరతాళధ్వనులు చేశాయి. గాయపడిన భక్తులకు చికిత్స అందించేందుకు దేవరగట్టులోని భవనంలో వైద్యశాఖ ఆద్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. 108,104అంబులెన్స్‌లను కూడా అందుబాటులో ఉంచారు.

# ముమ్మరంగా ఓటర్ల వెరిఫికేషన్

**పత్తికొండ, అక్టోబర్24, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో ముమ్మరంగా ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు చేపట్టారు.ఇందులో భాగంగా మంగళవారం పత్తికొండ పట్టణంలోని 15వ వార్డులో 70,72బూత్‌లల్లో మరణించిన వారు 57మంది,డబుల్ ఎంట్రీలు ఉన్నవారు 80 మంది ఉన్నారని వారి పేర్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగించడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.అన్ని రకాల అర్హత ఉన్నవారికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని అర్హత లేనివారి పేర్లను తొలగించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేకుండా చట్ట పరిధిలో ఎన్నికల నియామవళికి ప్రకారం మరణించిన వారి పేర్లను,డబుల్ ఎంట్రీల పేర్లను ఓటర్ జాబితాలో ఒకట్రెండు సార్లు పరిశీలించి అర్హతలేని వారి పేర్లను తొలగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు,ఎంపిపి నారాయణదాస్,టీడీపీ బూత్ కన్వీనర్ ఉచ్చురప్ప,టి.రమేష్,సింగం శ్రీను,రమణ,అధికారులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం

**పత్తికొండ, అక్టోబర్24, ప్రభాతవార్త:** పత్తికొండ ఇండోర్ స్టేడియంలో తాలుకా స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఇందులో 8 మంది విజేతలుగా నిలిచారని నిర్వాహకులు తెలిపారు.దసరా పండుగ సందర్భంగా షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ టోర్నమెంట్‌కు శ్రీరామ ఆసుపత్రి,ఎంపిటిసి నీలకంఠ,ఆర్ఎస్ఎం షాపింగ్‌మాల్ ఎండీ రమేష్,టీచర్ నరసింహులు ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌కు మొదటి బహుమతి దాత జె.నీలకంఠ,రెండవ బహుమతి దాత రమేష్,మూడవ బహుమతి సింగం రమేష్‌లు దాతలుగా వ్యవహరించారు.ఈ టోర్నమెంట్ మొదటి విజేత షబ్బీర్‌కు,రెండవ బహుమతి పున్నేష్,మూడవ బహుమతి మారుతి ఫిరోజ్,నాల్గవ బహుమతి రమేష్,సూరిలు బహుమతులను అందుకున్నారు.పత్తికొండ తాలుకాస్థాయిలో షటిల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రముఖ బిజెపి నాయకులకు ప్రత్యేకాభినందనలు - మోమిన్ షభాన

**ఆత్మకూరు అక్టోబర్24, ప్రభాతవార్త:** బిజెపి రాజకీయాలలో కీలకంగా మోర్చ బిజెపి మహిళ మైనార్టీ నాయకురాలు మోమిన్ షభాన కొనసాగిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం త్రిపురా గవర్నర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంద్రాసేనారెడ్డిని కలసి ప్రత్యేకా అభినందనలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కేంద్రంలో కీలకమైన బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డికి దసరా పర్వదినం రోజున పూలపుష్పాలతో ప్రత్యేకాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోది అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయో ఎన్నికల ప్రచారంపై చర్చించడానికి వెళ్లి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా విధులు నిర్వహిస్తున్న కిషన్‌రెడ్డితో ప్రత్యేకించి చర్చించారు. విజయవంతం కోసం బిజెపి పార్టీ కష్టపడాల్సిన సమయం అసన్నమైందన్నారు. తెలంగాణలో ప్రభుత్వానికి ఏర్పాటు చేయడంలో బిజెపికి ఉన్న అవకాశాలపై ఆశాబావం వ్యక్తం చేశారు. మైనార్టీ సామాజిక వర్గంలో చురుకుగా పాల్గొనేందుకు మోమిన్ షభాన కీలకమైన ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి - కాటసాని ఓబుల్‌రెడ్డి

**బనగానపల్లె, అక్టోబర్24, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పెండేకంటి వెంకటసుబ్బయ్య ఇండోర్ స్టేడియంలో స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు షటిల్ టోర్నమెంట్ పోటీలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.రెండవ రోజు బనగానపల్లె నియోజకవర్గం వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుల్‌రెడ్డి షటిల్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కాటసాని ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ తమ అన్న అయిన స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడా పోటీలను మరియు మరెన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు.ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు రాత్రి ముగియడంతో జనరల్ కేటగిరి విభాగంలో వరుసగా కర్నూలుకు చెందిన అండ్ పార్ట్‌నర్ టీమ్,బనగారపల్లె మనోహర్ అండ్ పార్ట్‌నర్ టీమ్,ఆళ్లగడ్డకు చెందిన రమణ అండ్ సురే ంద్ర టీమ్,ఎమ్మిగనూరుకు చెందిన రామకృష్ణ అండ్ జగదీష్ టీమ్‌లు దక్కించుకున్నాయి.వారికి వరుసగా రూ.10116,రూ.7116,రూ.5116ల నగదు బహుమతులను కాటసాని ఓబుల్‌రెడ్డి విజేతలకు ప్రదానం చేశారు.40ప్లస్ షటిల్ టోర్నమెంట్ విభాగంలో ఎమ్మిగనూరుకు చెందిన రామకృష్ణ అండ్ జగదీష్,నంద్యాలకు చెందిన బాషా అండ్ పార్ట్‌నర్ టీమ్,కర్నూలుకు చెందిన సమద్ అండ్ శ్రీనివాసుల టీమ్,నంద్యాలకు చెందిన సతీష్ అండ్ పుల్లయ్య టీమ్‌లకు రూ.6,116, రూ.5,116,రూ.4,116 నగదు బహుమతులతోపాటు మెమొంటోలను కాటసాని ఓబుల్‌రెడ్డి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువనాయకులు కాటసాని గణేష్‌రెడ్డి,ఉమ్మడి శ్రీకాంత్‌రెడ్డి,కాటసాని రామకృష్ణారెడ్డి,కోడూరు రవిరెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు భుజంగరావు,వెంకటేశ్వర్లు,హరి,శేఖర్,డాక్టర్ రవి కుమార్,బీసీ సంఘం నాయకులు శ్రీరాములు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్‌లో.... వారొచ్చినప్పుడే కార్యాలయం ఓపెన్

**– రాకపోతే కార్యాలయం మూత – ఎస్టేట్ అధికారి పనితీరు**



**ఆదోనిలీగల్, అక్టోబర్24, ప్రభాతవార్త ;** రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి కోసం ప్రత్యేకంగా రైతు మార్కెట్‌లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కానీ ఆ రైతు బజారులో అరకొర సౌకర్యాలు దేవుడెరుగు. కానీ ఉన్న ఎస్టేట్ అధికారి కార్యాలయం కూడా కానీ ఉన్న ఎస్టేట్ అధికారి కార్లాయం కూడా ఎప్పుడు తెరుస్తారో ఎప్పుడు మూస్తారో ఎవరికీ తెలీదు. ఇన్‌చార్జి అధికారి పాలనతో రైతుబజారులో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని పేర్కొనవచ్చు. ఇందుకు నిదర్శనమే కార్యాలయం మూతపడడం గమనార్హం. ఇక్కడ ఇద్దరు వాచ్‌మెన్‌లు ఉన్నారు. ఉదయం కార్యాలయం 6 గంటలకు తెరవాల్సి ఉంది. కానీ 9 గంటలైనా మూతవేసి ఉండడం గమనార్హం. ఈ సంఘటన మంగళవారం ఆదోని రైతుబజార్‌లో ఓవర్ బ్రిడ్జి కింద చోటు చేసుకుంది. విచ్చలవిడిగా ఇక్కడి ఉద్యోగులు పనిచేస్తుండడంతో మార్కెట్‌లోపలికి ఎవరు వస్తారో ఎవరు పోతారో కూడా తెలియడం లేదు. ఇక్కడ మరుగుదొడ్లు ఉన్నా కూడా మార్కెట్ పక్కనే మలవిసర్జన చేస్తుంటారు. అయినా పట్టించుకునే నాథుడే లేడు. ఎస్టేట్ అధికారి కార్యాలయంలో అధికారి పర్యవేక్షణ లోపం కారణంగా ఇక్కడి వాచ్‌మెన్‌లు ఆడిందే ఆట. పాడిందే పాటగా మారిందని ఇక్కడి వ్యాపారస్థులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇక్కడి కార్యాలయం అధికారులు కిందిస్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 'వాల్మికి జయంతిని జయప్రదం చేయండి ..'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 24, ప్రభాతవార్త :** ఈనెల 28న మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో నిర్వహించే వాల్మికి జయంతి కార్యక్రమాన్ని వాల్మికి సోదరులు జయప్రదం చేయాలని కొలిమిగుండ్ల గ్రామ కమిటీ వాల్మికి నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక శివాలయంలో కొలిమిగుండ్ల వాల్మికి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 28న వాల్మికి జయంతి కార్యక్రమం నిర్వహణ, చేపట్టాల్సిన చర్యలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో వాల్మికి సామాజిక వర్గ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన శరన్నవరాత్రుల ఉత్సవం

**కర్నూలు రూరల్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో తొమ్మిదిరోజుల పాటు శరన్నవరాత్రులు దేవాదాయ ధార్మిక శాఖ ఆద్వర్యంలో అమ్మవారిని ఒక్కొక్క రోజు ఒక్కొక్క రూపంలో అలంకరణ చేసి నవరత్నాలు సందర్బంగా రోజు అఖండోద్వాసనము, కలశద్వాసనము,హోమం,స్వాత్విక బలి ప్రధానము,మంగళారతి,చివరిరోజైన మంగళవారం పూర్ణాహుతితో నవరాత్రులు ముగింపు చేశారు. నవరాత్రుల సందర్బంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఆలయ ఈఓ దినేష్,ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా క్యూలైన్‌లో మహిళలు,వృద్దులు,పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ అమ్మవారి దర్శనం కలిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సోమవారం అమ్మవారి పల్లకి ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి పల్లకిని ఆలయ చైర్మన్,ఆలయ ఈఓ,ఆలయ పూజారులు,అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రధాన వీధిలో పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బేతం కృష్ణుడు,ఆలయ ఈఓ దినేష్,ఆలయ పూజారులు ఎల్లరాజు,నారాయణ,చిన్నయ్య,బాలు,గోకారి,గార్గేయపురం గోవర్ధన్,జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్,శిల్పిమహేష్, నందనపల్లి రామన్న తదితరులున్నారు.

# శ్రీ చౌడేశ్వరి ఆలయంలో దసరా పండుగ సంబరాలు

**బనగానపల్లె, అక్టోబర్24, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరిమాత ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించారు.24వ తేది విజయదశమి పండుగను నిర్వహించారు.సోమవారం మహర్నావమి సందర్బంగా సిద్ధిధాత్రి అలంకారంలో, విజయదశమి రోజున శ్రీ చౌడేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చింది.23వ తేది సోమవారం శ్రీ చౌడేశ్వరిమాత ఆలయంలో చండీ పారాయణం,వేదాపారాయణం,రుద్రపారాయణం నిర్వహించారు.కృష్ణ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన దేవానంద్,వెనుతుర్లకు చెందిన గోవింద నాగరాజు దంపతులు సోమవారం రోజు పూజకు ఉభయదాతలుగా ఉన్నారు.విజయదశమి రోజు మంగళవారం నంద్యాల శాంతిరామ్ వైద్యశాల చైర్మన్ మిద్దె శాంతిరాముడు దంపతులు,కడప జిల్లా రాయచోటికి చెందిన లక్ష్మినారాయణ దంపతులు ఉభయదాతలుగా వ్యవహించారు.ఉదయం నుండి మూలవీరాట్‌కు ప్రత్యేక అలంకరణ చేశారు.అమ్మవారి ఉత్సవమూర్తికి చౌడేశ్వరిదేవి అలంకరణ చేసి ప్రత్యేక మండపంలో నిలిపి భక్తులకు దర్శనాలు కల్పించారు.సాయంకాలం శమీ పూజ,సింహవాహన సేవ భక్తుల సమక్షంలో నిర్వహించారు.ఆలయ సమీపంలోని గల శమీ వృక్షం వద్దకు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులకు,నందవరం గ్రామానికి చెందిన ప్రజలు చేరుకున్నారు.ఆలయ అర్చకులు శ్రీ చౌడేశ్వరిమాత ఉత్సవమూర్తిని శమీ వృక్షం వద్దకు వేడుకగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సింహవాహనం పై స్వామివార్లను నిలిపి గ్రామోత్సవం నిర్వహించారు.ఆలయ ఈవో విఎల్ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా,వైభవోపేతంగా పది రోజులపాటు నిర్వహించారు.తొమ్మిది రోజులపాటు జరిగిన శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ చౌడేశ్వరిమాత ఆలయం భక్తులతో కళకళలాడింది.

**టంగుటూరు పెద్దమ్మ ఆలయంలో ఉత్సవాలు** : మండలంలోని టంగుటూరు శ్రీ పెద్దమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనాలు కల్పించారు.టంగుటూరు గ్రామ ప్రజలు,పరిసర గ్రామాల ప్రజలు పెద్దమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.బనగానపల్లె పట్టణంలోని కొండపేటలోని శ్రీ సుంకులమ్మ ఆలయం, యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో విజయదశమి పర్వదిన కార్యక్రమాలు భక్తుల సహకారంతో నిర్వహించారు.

# వెండిపూలహారం బహుకరణ

**మహానంది, అక్టోబరు 24, ప్రభాతవార్తః** శ్రీమహానందీశ్వరస్వామి శ్రీకామేశ్వరీదేవి అమ్మవారికి వెండిపూలహారం దాతలు ఆలయ ఈఓకు అందజేశారు. వీరారెడ్డిపల్లె గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి, శ్రీలక్ష్మీ సుమారు వెండితో తయారుచేసిన పూలహారం అమ్మవారికి భక్తితో సమర్పించారు. వాటి విలువ సుమారు రూ.1,16,000 వరకు ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు అర్జునశర్మ, రాజామాణిక్యశర్మ, ప్రకాశం శర్మ, దాతలు తదితరులు పాల్గొన్నారు.

# 'రాఘవరాజుపల్లెలో బాబుతో నేను కార్యక్రమం ..'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 24, ప్రభాతవార్త :** మండలంలోని చింతలాయపల్లె మజారా గ్రామమైన రాఘవరాజుపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ రాజకీయ కక్షతో జరిగిందని, ప్రజా వేదిక ద్వారా సామాన్య ప్రజలకు వివరించారు. చంద్రబాబుతోనే తామున్నామంటూ టిడిపి కార్యకర్తలు ప్లే కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామంతో తిరిగి చంద్రబాబు పట్ల ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరును, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు సాయిప్రతాప్, చంద్రశేఖర్, రామక్రిష్ణారెడ్డి, రామలింగం, రామయ్య, కంబగిరిరాముడు, కిరణ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో దసరా పూజలు

**ఆదోని రూరల్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** బైచిగేరి క్రాస్ రోడ్డులో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో దసరా పూజలు ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకుని గత నెలరోజులుగా అఖండ సాయినామం నిర్వహించారు. సోమవారం స్వామి వారికి పాలాభిషేకం ,పంచామృతాభిషేకం,మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి భక్తులు పాదయాత్ర చేస్తూ సాయిబాబా దేవాలయం చేరుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. సోమవారం మద్యాహ్నం 2.30గంటల సమయంలో షిరిడి సాయి విగ్రహం ట్రాక్టర్‌లో ఉంచి ఊరేగింపుగా ఆదోనిలోని సాయిబాబా దేవాలయం వరకు తీసుకెళ్లారు. మంగళవారం రోజు స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపులో భక్తులు కోలాహలంగా పాటలు పాడుతూ సాయినామాన్ని స్మరిస్తూ ఉల్లాసంగా,ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏపీకి ముఖం చాటేస్తున్న.. ఈశాన్య రుతుపవనాలు..!

**(తరువాయి)** దీని ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఈ ఏడాది వారం ఆలస్యంగా కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. నైరుతి రుతుపవనాలు సీజనల్లో ఈ ఏడాది దాదాపుగా 94నుంచి 96శాతం వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీని ప్రకారం 94శాతం వర్షపాతం నమోదైందని ప్రకటించింది. అయితే సాధారణ వర్షపాతం కురిసినా తక్కువగానే వర్షాలు కురిసినట్టుగా విశ్లేషిస్తుంటారు. ఏపీలోని నెల్లూరు, కర్నూలు, ప్రకాశం, అన్నమయ్య, కాకినాడతో పాటు అనంతపురం జిల్లాల వర్షపాతం తక్కువగా నమోదు అయిందని నిపుణులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం ఇప్పుడు ఈసారి ప్రారంభమైంది ఏపీలో లోటు వర్షపాతం. ఈశాన్యం తీరుస్తుందంటే దానిపైన సందేహమే. ఎందుకంటే ఇప్పటికే బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఏపీపై వర్షాలు కురిపిస్తాయని భావించాఉ. రైతులు ఆశలు పెట్టుకున్నారు. కాని వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో వాతావరణ శాఖ అంచనా వేసినట్టుగానే దిశ మార్చుకుని బంగ్లాదేశ్ వైపు ప్రయాణిస్తుంది. దీంతో ఈశాన్య రుతుపవనాల సీజన్ ప్రారంభంలోనే వర్షాలకు నిరాశే ఎదురైంది. తుఫాను ప్రభావంతో వారం రోజుల తర్వాత ఏపీలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే ఏపీలో ఉన్న లోటు వర్షపాతాన్ని ఈశాన్యం తీరుస్తాయా అంటే ప్రశ్నార్థకమే అని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు.

# తోబుట్టువును పండుగకు తీసుకెళ్లుతూ ఉత్సవాలు చూడకుండానే అనంతలో,,,

**కోవెలకుంట్ల, అక్టోబరు 24, ప్రభాతవార్త :** హిందువుకలు అతిపెద్ద పండుగలో ఒకటి దసరా పండుగ ఈ పండుగను అడపడుచులను సోదరులు తల్లిదండ్రుల పుట్టినింటికి తీసుకుని వచ్చి సంబరాఉల ఘనంగా జరుపుకుంటారు.అందులో బాగంగా ఓ సోదరులు తమ అక్కను దశిమి పండుగకు తీసుకుని వెళ్లుతు ఉత్సవాలు జరుపుకోకుండా అర్టిసి బస్సు రూపములో అనంత లోకాలకు వెళ్లిన సంఘన సోమవారము మద్యహ్నాము కంపమల్ల మెట్ట వద్ద చోటు చేసుకుంది.వివరాలోకి వెల్లితే అళ్లగడ్డ మండలం ఓబుళంపల్లె గ్రామానికి చెందిన మహేశ్వరరెడ్డి తన అక్కను కోవెలకుంట్ల మండంలోని అమడాల గ్రామంలో ఓ వ్యక్తి ఇచ్చి వివాహము జరిపించారు.అందులో దసరా పండుగ కావడముతో మహేశ్వరరెడ్డి తమ అక్కను పుట్టినింటికి తీసుకుని వెళ్లడానికి సోమవారము ఉదయం బైకుపై అమడాలకు చేరుకుని అక్కను తీసుకుని వెళ్లుతూ కంపమల్ల మెట్ట వద్ద ఎదురుగా వస్తున్న అర్టిసి బసుడీ కొట్టడముతో తీవ్ర గాయాలపాలు అయ్యారు. 108అంబులెన్సులు కోవెలకుంట్ల ప్రభుత్వం అసుపత్రిలో ప్రదమ చికిత్స అనంతరము మెరుగైన వైద్యము కోసం కర్నూలుకు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మంగళవారము మృతి చెందాడని యస్ఐ వెంకటరెడ్డి చెప్పారు.

# అమ్మవారి తులబారముతో ముగిసన నవరాత్రి ఉత్సవాలు

**కోవెలకుంట్ల, అక్టోబరు 24, ప్రభాతవార్త :** దసరా నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి వసంతోత్సవము ,తులాబారముతో ఘనంగా ఉత్సవాలు ముగిశారు. పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ ఉత్సవాలు 9 రోజుల పాటు అర్యవైశ్యులు అంగాంగవైభవముగా నిర్వహించారు. ఇందులో అమ్మవారు అనునిత్యము వివిద రూపల్లో భక్తులకు కనిపించి దర్శనము ఇచ్చారు. చివరి రోజైన మంగవారవ కమిటి సభ్యులు కాల్వ నాగేశ్వరరావు,పెండేకంటి సుబ్రమణ్యము,వరప్రసాదు,సనిది చంద్రశేఖరు,తాళ్లపల్లె జగదీశ్‌కృష్ణ, నేతృత్వంలో వసంతోత్సవము నిర్వహించారు.అనంతరము దేవాలయంలో అమ్మవారి తులాబారము నిర్వహించడముతో నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి.

# భక్తిశ్రద్ధల నడుమ విజయదశమి వేడుకలు

**బేతంచెర్ల, అక్టోబర్24, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ దేవాలయాలతోపాటు గ్రామాల్లో విజయదశమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.పట్టణంలోని ప్రజలు శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయంలో శమీ వృక్షాన్ని దర్శించుకుని శివుడు,ఇతర దేవతలను భక్తిశ్రద్దలతో పూజించడం జరిగింది. అర్చకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో హిందు ధార్మిక పెద్దలు పుల్లారెడ్డి శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పెద్దలకు ఫత్తెర ఇచ్చి పిల్లలు ఆశీస్సులు అందుకోవడం జరిగింది.చెడు పై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే విజయదశమి వేడుకలను అన్ని గ్రామాల్లోను ఘనంగా నిర్వహించుకున్నారు.మండలంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ చౌడేశ్వరి,దుర్గామాత,శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయాలు భక్తులతో సందడిగా దర్శనమిచ్చాయి. వివిధ కాలనీల్లో మండపాల్లో ఏర్పాటుచేసిన దుర్గామాత ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రుద్రవరంలో జగనాసుర దహన కార్యక్రమాన్ని నిర్వహించిన టీడీపీ శ్రేణులు

**బేతంచెర్ల, అక్టోబర్24, ప్రభాతవార్త:** విజయదశమిని పురస్కరించుకుని చెడు పై మంచి సాధించే విజయానికి చిహ్నంగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి ఆదేశాలతో మండల పరిధిలోని రుద్రవరంలో సోమవారం జగనాసుర దహన కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు నిర్వహించాయి.రాష్ట్రంలో సైకో జగన్ అనే చెడు పై నారా చంద్రబాబు నాయుడు అనే మంచి సాధించబోయే విజయానికి చిహ్నంగా ఈ పండుగను జరుపుకోవడం జరుగుతుందని టీడీపీ గ్రామ నాయకులు సురేష్,హేమంత్,తిరుమలేష్‌లు అన్నారు.జగనాసుర పోస్టర్లను మంటల్లో వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు,తిరుమలేష్,సంజు,మంటి రాజు,గిరి,గణేష్,ప్రసాద్,మాధవస్వామి,మారి,రామకృష్ణుడు, మహేంద్ర,మోహన్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మండల కన్వీనర్‌కు మాతృవియోగం

**– లక్ష్మిదేవమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన టీడీపీ డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి**

**బేతంచెర్ల, అక్టోబర్24, ప్రభాతవార్త:** బేతంచెర్ల టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య మాతృమూర్తి డి.లక్ష్మిదేవమ్మ(79)అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.సమాచారం అందుకున్న డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి లక్ష్మిదేవమ్మ భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం యల్ల నాగయ్య,ఆయన సోదరుడు వెంకటేశ్వర్లు,మృతురాలి భర్త డి.నారాయణలతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయనతోపాటు టీడీపీ నాయకులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి,షేక్షావలి చౌదరి,తిరుమలేష్ చౌదరి,కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.మంగళవారం ఆర్ఎస్ రంగాపురంలో జరిగిన అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం

**నందికొట్కూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని కర్నూలు రోడ్డు వద్ద గల గురు రాఘవేంద్ర కార్ సెంటర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి శవం సోమవారం లభ్యమైనట్లుగా పట్టణ సి.ఐ. జి.ప్రకాష్‌కుమార్ తెలిపారు. ఎరుపు,తెలుపు,నలుపు గీతలు గల షర్టు ధరించి ఉన్నాడని, ఇతని ఆచూకి తెలిసిన వారు ఈ క్రింది పోన్ నెంబర్లకు 9121101187, 7989231256కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో జమ్మిచెట్టు (శమి)పూజ

**నందికొట్కూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** విజయదశమి సంధర్భంగా పట్టణ సమీపంలో ఉన్న జమ్మిచెట్టు (శమి)పూజ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. జమ్మిచెట్టు వద్ద కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అలంకరించారు. శ్రీఆంజినేయస్వామి దేవాలయం నుండి స్వామివారిని, పంచముఖి వినాయకుడిని పల్లకిలో తీసుకొని వచ్చి అశేష భక్తజనుల మధ్య జమ్మి ప్రదక్షణ చేయడంతో భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిట నిర్వాహకులు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, రంగస్వామి, బి.శ్రీధర్, దేశెట్టి శ్రీనువాసులు, చింతావిజ్జి, రజనికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేసిన చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి

**అవుకు, అక్టోబర్24, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.ఈ కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి పెద్దమ్మ తల్లి జట్టు,రెండవ బహుమతి ఉప్పలపాడు కింగ్స్ జట్టు,మూడవ బహుమతి రమేష్ జట్టులు విజేతలుగా నిలిచాయి.విజేతలకు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వైసీపీ ముఖ్యనాయకులు,చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని ఆయన వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు తిమ్మరాజు,హర్ష,షుకూర్‌లు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన వితరణ పథకంకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్24, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు గుంటూరు వాస్తవ్యులు డి.దర్గాబాయ్,కెపి రాజ్‌కుమార్ దంపతుతుల రూ.1,00,101/-లు విరాళమును దాతలు దేవస్థానం విరాళాల కేంద్రం వద్ద పర్యవేక్షకులు నాగరాజుకు అందజేసారు.అదే విదంగా ఆదోని వాస్తవ్యులు బొమ్మన చంద్రవేఖరరెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,01,116/-లను విరాళంగా పర్యవేక్షకులకు అందజేసారు.ఇరువురు దాతలు విడివిడిగా విరాళాలు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళాలు అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

# ముఖ్యమంత్రి జగన్ పాలన సువర్ణపాలన..!

**:- జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్‌రెడ్డి**

**ఆలూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సువర్ణపాలనలా ఉందని కర్నూలు జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్‌రెడ్డి అన్నారు.ఈ సందర్బంగా మంగళవారం ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టు కొండల్లో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ పాలన స్వర్ణయుగంలా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా సిఎం జగన్ నిలిచిపోయారన్నారు. సిఎం జగన్ ప్రవేశపెట్టిన అభివృద్ది,సంక్షేమ పథకాలే రానున్న 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో అన్నిస్థానాల్లో విజయఢంక మోగించి రెండోసారి జగన్ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాల్లో భాగంగా జరిగే జరిగేది కర్రల సమరం కాదని పూర్వం నుండి కొనసాగుతున్న ఆచారం,సంప్రదాయమని బన్ని వచ్చే భక్తులు కూడా ప్రశాంతంగా బన్ని ఉత్సవాన్ని జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల్లేశ్వరరెడ్డి,వెంకటరెడ్డి,రాఘవేంద్ర,సర్పంచ్ అరుణ్‌కుమార్, ఎల్లార్తి అశోర్‌రెడ్డి,ప్రవీణ్ కుమార్‌రెడ్డి,మొయిద్దీన్,శివరామిరెడ్డి,సద్దాంహుసేన్ తదితరులున్నారు.

# వ్యవసాయానికి 9గంటల విద్యుత్ కొనసాగించాలి

**ఆదోని రూరల్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** వ్యవసాయానికి 9గంటల విద్యుత్ కొనసాగించాలని సిపిఎం,రైతుసంఘం ఆద్వర్యంలో మంగళవారం గణేకల్,పెద్దతుంబళం సబ్‌స్టేషన్ ముందు రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు మాట్లాడుతూ ఒకపక్క వర్షాలు లేక పంటలు ఎండిపోతుంటే మరోపక్క రెండు గంటలు కోత పెట్టి వ్యవసాయానికి 7గంటల విద్యుత్ కొనసాగించడం ఎంతవరకు సమంజసమన్నారు. తీవ్రమైన కరువు కాటకాలతో అల్లాడిపోతున్న రైతులకు ఇది మరింత నష్టం చేస్తుందని ఇప్పటికే పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అనే అయోమయంలో ఉన్న రైతులకు కరెంటు కోతలు తీవ్రమైన నష్టాలను తెచ్చిపెడుతూ రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి 9గంటల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు వీరారెడ్డి,రైతు సంఘం మండల అధ్యక్షులు శేఖర్,రైతు సంఘం మండల నాయకులు హనుమంతరెడ్డి,గణేకల్,కుప్పగల్, పాండవగల్లు,జాలిమంచి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జగనాసుర కరపత్రాలు దహణము



**కోవెలకుంట్ల, అక్టోబరు 24, ప్రభాతవార్త** కె తెలుగు దేశం పార్టి జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేస్ అదేశాల మేరకు జగనాసుర కరపత్రాలనుజిల్లా వ్యాప్తంగా సోమవారము రాత్రి దహణము చేశారు అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలో తెలుగు దేశం పార్టిరాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి ,అమరనాదరెడ్డిల నేతృత్వంలో సోమవారమురాత్రి 7.30నిమిషాలకు, జగనాసుర అనే వ్రాసిప వాటిని దహణము చేశారు. విజయ దశిమి రోజును సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబుసాదించబోవు విజయంంగా ఈ దసరా పండుగను జరుపుకుంటున్నామని చెప్పారు.

## జగనాసుర పాలన అంతంకావాలి



**దేవనకొండ, అక్టోబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగనాసుర పాలన అంతం కావాలని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు దేవనకొండ మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆద్వర్యంలో మనం చేద్దాం జగనాసురం దహనం కార్యాక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సైకో పోవాలి..సైకిల్ రావాలి..అనే నినాదం చేస్తూ సైకో పోవాలి పత్రాలను మంటల్లో కాల్చి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసురం పాలనతో ప్రజలు విసిగిపోయారని 2024ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బడిగింజల రంగన్న, ఉచ్చీరప్ప, మలకన్న, వీరేష్, బండ్లయ్య, నాగరాజుగౌడ్, మస్తాన్, రాజాసాబ్, రాజశేఖర్‌గౌడ్, బాలరంగ డు, చాంద్‌భాషా, రాముడు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ విజేతగా చాగలమర్రి



**చాగలమర్రి, అక్టోబర్24, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దసరా సందర్భంగా జరిగిన రాయలసీమస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో చాగలమర్రి జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీల్లో కడప, నంద్యాల జిల్లాలకు చెందిన ఆరు జట్లు పాల్గొన్నాయన్నారు. ఫైనల్స్‌లో కడప జట్టు పై చాగలమర్రి జట్టు 1-0 గోల్ ్స సాధించి విజేతగా నిలిచి ప్రథమ స్థానంలో నిలిచిన చాగలమర్రి జట్టుకు దాత ఇర్షాద్ రూ. 5వేలు నగదు, ట్రోఫిని, ద్వితీయస్థానంలో నిలిచిన కడప జట్టుకు దాత రియాజ్ రూ. 2వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ దాదాపీర్, నిర్వాహకులు స ్వర్ణకుమార్, మోతెల నరసింహ, సునీల్, మన్సు ర్, ఫకృద్దీన్ తదితరులు ఉన్నారు.

## మృతి చెందిన కౌలు రైతు కుటుంబానికి
## బలిజ సంఘం ఆర్థిక సహాయం

ఫోటోరైటప్:24బిపిఎల్04: మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బలిజ సంఘం సభ్యులు

**అవుకు, అక్టోబర్24, ప్రభాతవార్త:** అవుకు మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన పోకల నాగ సుబ్బరాయుడు(30) అనే కౌలు రైతు అప్పులబాధతో గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. నాగ సుబ్బరాయుడు పది ఎకరాలు కౌలుకు తీసుకుని గత రెండు సంవత్సరాలుగా మిరప పంటలను సాగు చేశాడు. పంటలో బాగా నష్టం వచ్చిందని దాదాపు రూ. 30లక్షల అప్పు కావడంతో ప్రతి రోజు బాధపడుతుండేవాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న అవుకు బలిజ సంఘం పెద్దలు ఓబులాపురం గ్రామానికి వెళ్లి మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవుకు బలిజ మండల సంఘం ప్రెసిడెంట్ కంపిలి నారాయణ, కాపు సంక్షేమ సేన నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు, ఈసీ వార్డుమెంబర్స్ కునిగారి హరిప్రసాద్, మునిమడుగు రమేష్, నంద్యాల సుబ్రహ్మణ్యం, బోడి గురు, కరుణ, విక్కీ, బుగ్గ రామచంద్రుడు, కంపిలి నాగరాజు మరియు ఓబులాపురం బలిజ సంఘీయులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతకు
## నగదు బహుమతిని అందించిన మాజీ సర్పంచ్



**అవుకు, అక్టోబర్24, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో దసరా పండుగ సందర్భంగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఈనెల 17వ తేది నుండి ప్రారంభమయ్యాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం విజేతలుగా నిలిచిన జట్లకు అవుకు మండల మాజీ సర్పంచ్ దుగ్గిరాల రవీంద్రనాథ్‌రెడ్డి మరియు అవుకు సొసైటీ చైర్మన్ చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డిలు సంయుక్తంగా విజేతలకు నగదు బహుమతిని అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ. 15వేలు, రెండవ బహుమతిగా రూ. 10వేలు, మూడవ బహుమతిగా రూ. 5వేలు నగదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దుగ్గిరాల రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని విద్యతోపాటు క్రీడల్లోను ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన తెలియజేశారు.

## వైభవంగా వసంతోత్సవం



**చాగలమర్రి, అక్టోబర్24, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో దసరా పండుగ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వసంతో త్సవం వైభవంగా నిర్వహించారు. చాగలమర్రి, ముత్యా లపాడులోని అమ్మవారిని పల్లకిలో పురవీధుల గుండా ఊరేగిస్తూ రంగులు జల్లు కుంటూ ఆనందోత్సవాల మధ్య వసంతోత్సవం నిర్వహించారు. అమ్మవారికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ముడియం నరసింహరావు, లక్ష్మణబాబు, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రాత్రి నిర్వహించిన ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రమణయ్య పర్యవేక్షణలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కరుణించవయ్యా వరుణదేవ

– గంగమ్మకు బోనాలు సమర్పించిన గ్రామస్థులు



**ఉయ్యాలవాడ, అక్టోబర్24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ పాంపల్లె, ఉయ్యాలవాడ, రూపనగుడి, మయలూరు, ఇంజేడు తదితర గ్రామాల్లోని ప్రజలు దుర్గమ్మ, గంగమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. గ్రామాల్లో ఉన్నటువంటి రైతన్నలు కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పత్తి, మిరప, జొన్న, శనగ పంటలను సాగు చేశారు. కాని నాలుగు నెలలు పూర్తయినప్పటికి వర్షాలు పడక వేసిన పైర్లు ఎండిపోయే దశకు వచ్చాయి. ఇలా జరిగితే చాలా మంది రైతన్నలు అప్పులపాలవుతారని భయపడుతున్నారు. ఇలా జరిగితే రైతన్నలు అప్పులు తీరక చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటారని గ్రామస్థులు చెప్పుకుంటున్నారు. ఈ దుస్థితి ఎవరికి రాకూడదని గ్రామస్థులు అందరు ఆలోచించి గ్రామ దేవతలైనా దుర్గమ్మ, గంగమ్మలకు బోనాలు సమర్పించి వర్షాలు కురవాలని వేడుకోవడం జరిగింది. ఇప్పటికైనా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు చక్కగా పండి ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు.

## అన్యాక్రాంతమైన క్రైస్తవ మిషనరీ ఆస్తులను కాపాడాలి



**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** తెలుగు ఉభయ రాష్ట్రాల దళిత క్రిస్టియన్ మైనార్టీ లీడర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఆశోక హాల్‌లో జరిగిన సమావేశంలో తెలుగుదేశం, కాంగ్రెస్, సిపిఎం, వైయస్ఆర్ కాంగ్రెస్, మాలమహానాడు, మాదిగ దండోర, క్రైస్తవ హక్కులు, ముస్లీం మైనార్టీ నాయకులు, దళిత సంఘాలు, క్రిస్టియన్ జేఏసి, వివిధ క్రిస్టియన్ ఆర్గనైజేషన్ నుంచి ఈటే స్వామిదాసు, పల్లా నరసింహులు, మస్తాన్, గౌస్, బెజవాడ రవికుమార్, జెల్లిపల్లి దిలీప్‌కుమార్, జయరాజు, జయకాంత్ క్రిస్టియన్ జాషువా, డానియల్, జానయ్య మన్నెం, సంతోష్ ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు ఎల్లప్పుడు బాధితుల పక్షాన పనిచేస్తుంటాయని తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకం కొద్దిమందికి మాత్రమే మేలు జరిగిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాలు క్రైస్తవులకు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కూడ పాస్టర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, 1998 మెమో రద్దుచేయాలని, హైటి క్రిస్మస్, యేరుషలేము యాత్ర, చర్చి నిర్మాణాలకు తగినన్ని నిధులు పెంచాలని, మణిపూర్ లాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు మైనార్టీలను కాపాడాలి. దళిత క్రైస్తవులకు ఎస్సీ స్టేటస్ కల్పించాలని, సంక్షేమ పథకాలు ఇస్తున్నారు దానితో పాటు సామాజిక వర్గ ఆత్మగౌరవాన్ని పెంచే కార్య క్రమాలు చేయాలి. స్మశానవాటికకు స్థలం కేటాయించాలి, కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలి. అన్యాక్రాంతమై క్రైస్తవ మిషనరీ ఆస్తులను కాపాడాలి, క్రిస్టియన్ మైనార్టీ డెవలప్‌మెంటు బోర్డు ఏర్పాటు చేయాలి. ఈసారి హై టీ క్రిస్మస్ సెలబ్రేషన్ రాయలసీమ ప్రాంతంలో జరిపించాలి. అర్హులైన పాస్టర్స్ అదరికి గౌరవ వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం క్రైస్తవ జేఏసి నాయకులు మాట్లాడుతూ క్రైస్తవులందరు ఐక్యంగా ఉండి పోరాట పటిమతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల దళిత క్రిస్టియన్ నాయకులతో పాటు క్రైస్తవ మిషనరీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులను
## సన్మానించిన అమానుల్లా



**హొళగుంద, అక్టోబరు 24, ప్రభాతవార్త :** భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి కావడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ సిడి మాయప్పన్, రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్‌బాబు, కర్నూలు జిల్లా అధ్యక్షులు బాబురావులు మంత్రాలయం నియోజకవర్గంలో పాల్గొనడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా వారిని శాలువా, పూలమాలతో సత్కరించి సన్మానించారు. అంతకుముందు కర్నూలు జిల్లా అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిసిసి నాగు మధు, ఆలూరు నియోజకవర్గ డిసిసి కార్యదర్శులు, ఇంచార్జ్‌లతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వసంతోత్సవం



**గడివేముల, అక్టోబర్24, ప్రభాతవార్త ;** దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండలకేంద్రమైన గడివేములలోని ఆర్యవైశ్య కులదైవం శ్రీమత్ కన్యకాపరమేశ్వరి అమ్మవారి వసంతోత్సవ కార్యక్రమం మంగళవారంనాడు ఘనంగా జరిగింది. మంగళవారం ఉదయం అర్చకులు వసంతలక్ష్మి అమ్మవారిని ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి ఊరేగింపుగా గ్రామ పురవీధుల్లో వసంతోత్సవం నిర్వహించారు. దారి పొడవునా ఆర్యవైశ్య కుటుంబం ఇళ్ల వద్ద వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి అమ్మవారి ఖడ్గాలు చదివి భక్తిని చాటుకున్నారు. ఆర్యవైశ్య సోదరసోదరీమణులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా వసంతోత్సవంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన్‌గుప్తా, కార్యదర్శులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## ముగిసిన దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలు

**మహానంది, అక్టోబరు 24, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం సాయంత్రం ముగిశాయి. నవరాత్రుల్లో భాగంగా 9 రోజులు విశేష పూజలు అందుకున్న శ్రీకామేశ్వరీదేవి అమ్మవారు సోమవారంతో ఉత్సవాలు ముగిశాయి. అందులో భాగంగా పూర్ణాహుతి అనంతరం కలశాభిషేకంతో ఉత్సవాలు ముగిశాయి. సాయంకాలం షమీవృక్షం వద్దకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో దాతలు, ఆలయ అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **ఆకట్టుకున్న దసరా వేశాలు:** మహానంది క్షేత్రంలో దేవిశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఉద్యోగులు దసరా వేశాలు నిర్వహించారు. అందులో భాగంగా దసరా వేషదారణలు భక్తులను అకట్టుకున్నాయి. ప్రదర్శనలు భక్తులు తిలకించారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా జగనాసుర
## దహన కార్యక్రమం నిర్వహించిన టీడీపీ శ్రేణులు



**బనగానపల్లెరూరల్, అక్టోబర్24, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం సాయంకాలం టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కార్యక్రమంలో భాగంగా జగనాసుర దహనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే వారు టీడీపీ కార్యాలయం నుంచి రాఘవేంద్ర ఫ్యాన్సీ స్టోర్ వరకు సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేస్తూ సైకో పోవాలి అనే కరపత్రాలను దహనం చేశారు.

**నందవరంలో జగనాసుర దహన కార్యక్రమం** : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని నందవరం గ్రామంలో బనగానపల్లె మండల టీడీపీ అధ్యక్షులు, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి కుమార్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి బాబుతో నేను అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం ముందర సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేస్తూ జగనాసుర దహనంలో భాగంగా సైకో పోవాలి అనే కరపత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ యువనాయకులు కాత్రెడ్డి మల్లికార్జునరెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, నుసి విష్ణు వర్ధన్‌రెడ్డి, బొబ్బల గోపాల్‌రెడ్డి, రాయలసీమ సలాం, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల కాశీంబాబు, వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్, టిప్‌టాప్ కలాం, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీమఠంలో ఘనంగా విజయదశమి వేడుకలు

:-ఆయుధపూజ చేసిన పీఠాధిపతి :-జమ్మివృక్షానికి ప్రత్యేక పూజలు



**మంత్రాలయం, అక్టోబర్ 24, ప్రభాతవార్త** :ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠా ధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గ్రామదేవత మంచాలమ్మకు, శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ నరసింహస్వామి మాన్యుసూక్త పునశ్చరణ అభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ ప్రవచన మంగళ కార్యక్రమం ఊంజల మంటపంలో నిర్వహించారు. అనంతరం ఆయుధపూజలో భాగంగా శ్రీమఠం వాహనాలకు విశేష పూజలు నిర్వహించారు. శ్రీనివాసదేవునికి వసంతోత్సవం చేశారు. సాయంత్రం జమ్మివృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఏపినుండేకాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్. ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడు విజయ్‌కు
## అండగా నిలచిన ఎంప రషీదు

**ఆత్మకూరు అక్టోబర్24, ప్రభాతవార్త:** పట్టణాని పరిశు భ్రతగా ఉంచే మున్సిపల్ కార్మికుడికి దసరా



పర్వదినం రోజున ఆకశ్మికంగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే డీలా పడిపోయిన కార్మికుడు విజయ్‌కు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆత్మకూరు మున్సిపల్ కోప్షన్ సభ్యులు ఎంప రషీదు అండగా నిలచి ఆ కార్మికుడి కుటుంబానికి భరోసా కల్పించారు. సోమవారం తెల్లవారుజామున 5గంటలకు యదావిదిగా విధులకు హాజరవుతున్న పారిశుద్య కార్మికుడు విజయ్ తన తోటి కార్మికులందరు ఉద్యోగరీతిగా విధులకు హాజరైన నేపధ్యంలో కార్మికుడు విజయ దసరా పండుగ పర్వదినం కావడంతో బ్లీచింగ్ పౌడర్ వేసేందుకు పాత మున్సిపల్ కార్యాలయం దగ్గర తన విధి నిర్వహణలో ఉండడంతో ఒక్కసారిగా విజయ్‌కు చెమటలు పట్టి కాలు చేతులు చల్లబడిన విషయం గమనించిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జీవన్‌కుమార్ వెంటనే ఓ ప్రవేట్ క్లినిక్‌కు తీసుకెళ్లడం జరిగింది. అయితే అంతటితో మున్సిపల్ కార్మికుడు విజయ్‌కు ఆరోగ్య పరిస్థితి ఏ మాత్రం తగ్గలేదు. వెంటనే మళ్లీ గుండెకు సంబందించిన ప్రవేట్ వైద్య క్లినిక్ దగ్గరకు తీసుకెళ్లారు. అక్కడ ఈసిజి అన్ని పరీక్షలు చేయడంతో కార్మికుడికి గుండెకు రూ. 40వేలు ఇన్‌జెక్షన్ తొందరగా వేయాలని చెప్పడంతో పేదరికంలో ఉన్న కుటుంబానికి ఏమి చేయాలో అర్థం కాలేదు. వెంటనే విషయం తెలుసుకున్న మున్సిపల కోప్షన్ సభ్యులు ఎంప రషీదు కార్మికుడికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. ఆత్మకూరు సామాజిక ప్రాథమిక వైద్యశాలలోగుండె శస్త్ర చికిత్స కోసం ఇటీవలె కాలంలో శిక్షణ తీసుకోని వచ్చిన సూపరిడెంట్ డాక్టర్ రాయుడుకు శిక్షణలో గుండెకు సంబందించిన రెండు ఇన్‌జెక్షన్‌లు ఇవ్వడం జరిగింది. అత్యావసర సమయంలో పేదవారికి ఎంతో భరోసా నిచ్చాయి. గుండె పోటుతో కొట్టిమిట్టాడుతున్న విజయ్‌కు తక్షణమే ఇన్‌జెక్షన్ వేసేందుకు ప్రభుత్వ వైద్యాధికారులతో మాట్లాడి రూ. 40వేలు విలువ చేసే గుండెకు సంబందించిన ఇన్‌జెక్షన్‌ను విజయ్‌కార్మికుడికి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంప రషీదు వేయడంతో కార్మికులందరికి ప్రాణదాతగా నిలిచారు. ప్రస్తుతం మున్సిపల్ కార్మికుడు విజయ్ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన చికిత్స తీసుకునేందుకు మున్సిపల్ అధికారులు, కో ఆప్షన్ సభ్యులు రషీదు అన్ని ఏర్పాట్లు చేసి వారి కుటుంబానికి నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించారు.

## 'వైభవంగా దసరా పర్వదిన వేడుకలు



**కొలిమిగుండ్ల, అక్టోబరు 24, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో దసరా పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిమ్మనాయినిపేట వాసవీ కన్యకాపరమేశ్వరి అలయంలోను, కనకాద్రిపల్లె అంకాళమ్మ ఆలయంలోను, కొలిమిగుండ్ల లలితాసుందరేశ్వరస్వామి ఆలయంలోనూ దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కు ంకుమార్చనలు, విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

## గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని మృతి



**వెల్దుర్తి, అక్టోబర్24, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనుక బైస్తరామాంజనేయులు పొలంలో రేగిచెట్టుకు గుర్తుతెలియని 30 స ంవత్సరాల ఒక మగ వ్యక్తి ఉరి వేసుకొని మరణించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సమీప పొలాల రైతులు ఈ విషయాన్ని వెల్దుర్తి పోలీసులకు తెలిపారు. దీంతో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతుని వయస్సు 28 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉందని, అతని ఎత్తు 5.3గా ఉందని పోలీసులు గుర్తించారు. అతని ఒంటిపై సగం ఎర్రని, సగం నల్లని తెలుపు చారలు గల మొలతాడు ఉందని, ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవని పోలీసులు తెలిపారు. కుడివైపు ఛాతి కింద ఒక నల్లని పుట్టుమచ్చ, ఎడమ వైపు ఛాతి కింద ఒక గీకుడు గాయం ఉందన్నారు. మృతుడు డ్రాయర్లకు ఉన్న ఎలాస్టిక్ బెల్టుతో చెట్టు కొమ్మకు ఉరి వేసుకొని మరణించినట్లు ఉందన్నారు. అతని దుస్తులు కాల్చబడి బూడిద అయినట్లు అక్కడ ఉందన్నారు. మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఫోన్ నెంబర్ 9121101118కు ఫోన్ చేయాలని పోలీసులు కోరారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి గ్రామోత్సవం



**బనగానపల్లెరూరల్, అక్టోబర్24, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయం నందు గత తొమ్మిది రోజులుగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా అమ్మవారు రోజుకొక రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల అనంతరం పదవ రోజు అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు గ్రామోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో కోలాటాలు మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గాధంశెట్టి వేణుగోపాల్, శ్రీరామ సుబ్రహ్మణ్యం, వంకధారి వేణుగోపాల్, బండారు ప్రకాష్, సముద్రాల చక్రపాణి, నూకల విజయ్‌కుమార్, బండారు లలిత, గుండా సుప్రజ, గుండా రవికుమార్, కాసుల జంగంశెట్టి, డాక్యుమెంట్ రైటర్ వేముల రామకృష్ణయ్య, బచ్చు మధుసూదన్, బచ్చు శరత్‌చంద్రకుమార్, ప్రసాద్, వంశీ, వంకధారి సూర్యతేజ తదితర ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పండుగను పురస్కరించుకుని శ్రీ చౌడేశ్వరిదేవిని
## దర్శించుకుని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



**బనగానపల్లె, అక్టోబర్24, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి దేవస్థానంలో దసరా సందర్భంగా విజయదశమి పండుగను పురస్కరించుకుని అమ్మవారిని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు కాటసాని మేధాశ్రీరెడ్డి, కుమార్తె కాటసాని ప్రతిభారెడ్డి, మనువరాళ్లు భూమా మనికతారరెడ్డి, కాటసాని కాత్యాయినిరెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అమ్మవారి మూలవిగ్రహానికి హారతులు పట్టి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటసాని జయమ్మ మాట్లాడుతూ దసరా చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను విజయదశమి అని పిలుస్తారన్నారు. దీనిని పది రోజులుపాటు జరుపుకుంటారని ఆమె తెలిపారు. విజయదశమి రోజున పురాణాల్లో ముఖ్యంగా రాముడు, రాముడి పై గెలిచిన సందర్భమే కాకుండా పాండవులు వనవాసం వెలుతూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు రావణవధ, జమ్మి ఆకుల పూజ చేయడం ఆచారం. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడితో తొమ్మి రాత్రులు యుద్ధం చేసి అతన్ని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా పదవ రోజు ప్రజలంతా సంతోషంగా చేసుకునే పండగే దసరా పండుగ అని చెప్పారు. నందవరం గ్రామ ప్రజలు, ఆలయ ఈవో వివిఎన్ రామానుజన్, పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, పీఆర్ మురళీధర్‌రెడ్డి, తులసిరెడ్డి, కుమ్మరి శివయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదోని డివిజన్‌ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి



**ఆదోనిలీగల్, అక్టోబర్24, ప్రభాతవార్త ;** ఆదోని డివిజన్‌ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్, జిల్లా మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఎం.డి.నూర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని డివిజన్ పరిసర ప్రాంతాల్లో పంటలు పండక తీవ్ర వర్షాభావ పరిస్థితి లెఎకొందన్నారు. రైతు ఎకరాకు రూ. లక్ష పెట్టుబడి పెట్టగా కనీసం రూ. 10 వేలు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇంతటి కరువు పరిస్థితులు ఎప్పుడూ చూడలేదన్నారు. రైతులను ఆదుకునేందుకు భ్రుత్వం ముందుకు రావాలని కోరారు. ప్రతిరైతుకు ఎకరాకు రూ. 30 వేలు చొప్పున పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ప్రతి రైతుకు ఎకరాకు రూ. 30 వేలు చొప్పున పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.తాయన్న, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు జయరామ్, నెట్టేకల్ హనుమంతు, నెట్టేకల్ నాగరాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఖలందర్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు హుసేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## మాండ్ర ఆధ్వర్యంలో జగనాసుర దహనం



**నందికొట్కూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టుకు నిరసనగా నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమన్ని నిర్వహించారు. సోమవారం రాత్రి అల్లూరులో నంద్యాల పార్లమెంట్ టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి, బ్రాహ్మణకొట్కూరులో గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సైకో పోవాలి సైకిల్ రావాలి అంటు నినాదాలు చేసి పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఐటిడిపి ముర్తుజావలి, షకీల్అహ్మద్, జయసూర్య, వేణు, సత్తారుమియ్య, శాలు, న్యాయవాది జాకీర్‌హుశ్శేన్, బాస్కర్‌రెడ్డి, క్లస్టర్ కో-ఆర్డీనేటర్లు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ భూమా దంపతులకు నివాళ్లు అర్పిస్తుంచి మాజీ మంత్రి



**నంద్యాల, అక్టోబరు 24, ప్రభాతవార్తప్రతినిధి :** స్వర్గీయ భూమా దంపతుల ఘాట్‌లో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భూమావిఖ్యాత్‌రెడ్డిలు పూజలు చేసి నివాళ్లు అర్పించారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని తల్లిదండ్రులైన భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి ఘాట్‌లో మంగలవారము అఖిలప్రియ భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి వారి చిత్రపటాలకు, పూల మాల వేసి నివాళ్లుఅర్పించడమే కాకుండా తల్లిదండ్రుల విగ్రహాలకు పూలమాల వేసి శర్ధాంజలి ఘటించారు.

## రూ.40లక్షలతో పార్కు ఏర్పాటుకు భూమి పూజ



**నందికొట్కూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** పట్టణంలోని 1వ వార్డు ఎబియం పాలెంలో నూతనంగా రూ.40లక్షల తో ఏర్పాటు చేస్తున్న పార్కుకు సోమవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా చైర్మన్ మాట్లాడుతు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సహాయ సహాకారాలతో ఇప్పటికే పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధ పనులు చేపట్టామని, పార్కు ఏర్పాటుకు కూడా చైర్మన్ కోట్ల హారిచక్రపాణిరెడ్డి అన్ని విధాల సహాకరించారని, అలాగే ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా ఎం.పి.తో మాట్లాడి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం 1వ వార్డు కౌన్సిలర్ కాటేపోగు చిన్నరాజు మాట్లాడుతు ఈ కలనీ ప్రజలు పార్కుకు వెళ్ళలంటే ఇబ్బంది పడేవారని, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కృషితో ఎబియం పాలెంలో ఏర్పాటు చేయడం వలన అందరికి సౌకర్యంగా ఉండడమే కాక ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మానపాడు అశోక్, చాంద్‌బాష, అబ్దుల్ రవూఫ్, లాలు ప్రసాద్, షేక్ నాయబ్, హామీద్ మియ్య, వైకాపా నాయకులు బిఇ.రామక్రిష్ణ, ఉస్మాన్‌బేగ్, రజినికుమార్‌రెడ్డి, సత్యనారాయణ, కాళ్ళూరి శివప్రసాద్, రమేష్, బ్రహ్మాఆచారి, అబుబకర్,

## నీరు తాగడానికి వెళ్లి మృత్యుఒడిలోకి..

**:- ఎల్ఎల్‌సి కాలువలో బాలుడు గల్లంతు**



**హాలహర్వి, అక్టోబరు 24, ప్రభాత వార్త :** నీరు తాగడానికి ఓ బాలుడు మృత్యుఒడిలోకి చేరిన సంఘటన హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని గూళ్యం గ్రామానికి చెందిన పంపన్నగౌడ్, పార్వతమ్మల రెండవ కుమారుడు శివన్నగౌడ్(14) సోమవారం ఉదయం పొలం పనులకు వెళ్లాడు. అక్కడ పొలం పనులు ముగించుకుని మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చే సమయంలో దాహం వేస్తుండడంతో పక్కనే ఉన్న ఎల్ఎల్‌సి కాలువకు నీరు తాగడానికి వెళ్లాడు. అక్కడ నీరు తాగడానికి కాలువ దిగే సమయంలో కాలుజారి బాలుడు శివన్నగౌడ్ కాలువలోకి జారి పడ్డాడు. శివన్నగౌడ్‌కు ఈత రాకపోవడంతో కాలువలో గల్లంతయ్యాడు. ఇది చూసిన ఇరుగుపొరుగు వారు శివన్నగౌడ్ కాలువలో గల్లంతయ్యాడని కేకలు వేశారు. అయితే అక్కడ పొలం పనులు చేస్తున్న కొంతమంది రైతులు కాలువ దగ్గరకు వచ్చి బాలుడిని వెతికారు. అప్పటికే బాలుడు కంటికి కనిపించకుండ నీళ్లలో గల్లంతయ్యాడు. వెంటనే బాలుడి తల్లిదండ్రులు పంపన్నగౌడ్, పార్వతమ్మలకు విషయం తెలిసింది. తల్లిదండ్రులు తమ కుమారుడు శివన్నగౌడ్ కాలువలో గల్లంతు కావడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. అయితే గ్రామస్తులంతా కాలువ గట్టుకు చేరుకుని బాలుడి కోసం ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే రాత్రంత బాలుడి కోసం కాలువగట్టుపై గ్రామస్తులు, కుటుంబ సభ్యులు గాలించారు. మంగళవారం ఉదయం బాలుడు శివన్నగౌడ్ శవమై తేలాడు. సమాచారం అందుకున్న హాలహర్వి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాలుడు మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం బాలుడి మృతదేహాన్ని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ నాగేంద్ర తెలిపారు.

**- వైభవోపేతంగా విజయదశమి..**
**- భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు..**
**- ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు..**

## ఓం శ్రీ మాత్రే నమ:

**కోసిగి, అక్టోబరు 24, ప్రభాతవార్త :** విజయదశమి పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.. లోక కంఠకుడైన మహిషాసురునితో 9 రోజులు వివిధ రూపాల్లో యుద్ధం చేసిన దేవి మహిషాసుర మర్ధనిగా మహర్నవమి రోజు సంహారించడంతో భూలోకం యావత్తు సంతోషంతో మునిగిపోయింది.. తరువాత 10వ రోజు విజయదశమి జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చింది.. దశమి చక్కటి తిథి కావడం, ప్రజలు ఆనందోత్సాహాలు, జిల్లాలోని అన్ని దేవస్థానాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి ఆలయాలతో పాటు వైష్ణవ క్షేత్రాల్లో మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.. విశేషించి మహిళా భక్తులు అత్యధిక సంఖ్యలో పూజాలు చేసి పాల్గొన్నారు.. సాంప్రదాయ బద్ధంగా పవిత్రమై జమ్మి వృక్షానికి నిర్వహించే దశమీ పూజ, ఆయుధ వాహన పూజలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునానరు.. విజయదశమి పర్వదినం నాడే సాయిబాబా మహాసమాధి పొందడంతో జిల్లాలోని అన్ని సాయిబాబా మందిరాల్లో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు..

**శ్రీచౌడేశ్వరీదేవికి పూలంగి సేవ:** శరన్నవరాత్రి ఉత్సవాల అనంతరం సోమవారం విజయదశమి సందర్భంగా శ్రీ చౌడేశ్వరీదేవికి శమీపూజ, సాయంత్రం పూలంగి సేవ, ఆ తరువాత మహాయజ్ఞం, తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు..

**విజయదశమి విశిష్టత:** విజయదశమి పండుగ హిందువుల ముఖ్యమైన పండుగల్లో ఒకటిగా చెప్పవచ్చు.. అశ్వయుజ శుద్ద పాడ్యమి నుండి అశ్వయుజ శుద్ద నవమి వరకు 9 రోజులు దేవీ నవరాత్రుల అనంతరం పదో రోజున దశమిని పురస్కరించుకుని విజయదశమిగా జరుపుకున్నారు.. విజయదశమిని దసరా ఉత్సవంగా కూడా పిలుస్తారు.. ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్య తనిచ్చే ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు.. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చినట్లు పండితులు తెలుపుతున్నారు..ఈ పండుగకు మొదటి మూడు రోజుల సరస్వతిదేవికి పూజలు నిర్వహిస్తారు.. ఆలయాల్లో అమ్మవారికి ఒక్కొరోజు ఒక్కొ అలంకారం చేయడం ఆనవాయితీ.. 10వ రోజు దసరా పండుగగా విజయదశమిని జరుపుకోవడం జరుగుతుంది.. తెలుగు వారు దసరాను పదిరోజులు జరుపుకుంటారు. ముందు నవరాత్రులు,



దుర్గాపూజ ఉంటుంది.. విజయదశమి దసరా చెడు మీద నుంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమిని అని పిలుస్తారు.. విజయదశమి రోజున రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజుగా చరిత్రకారులు చెబుతారు.. ఈ సందర్భంగా రావణ వధ, జమ్మి ఆకులపూజ చేయడం ఆచారం.. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడితో 9 రాత్రులు యుద్ధం చేసి అతన్ని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా పదో రోజు ప్రజలంతా సంతోషంతో పండుగను జరుపుకుంటారు.

## నంద్యాలలో జగన్నాసుర దహనం...

**- సైకో పోవాలని పత్రాలను దహనం చేసిన టీడీపీ**



**నంద్యాల విద్య, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 46రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో స్కిల్ డెవలవమెంట్ కేసులో ముద్దాయిగా ఉన్న విషయం తెలిసిందే. టీడీపీ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జగనాసుర దహన కార్యక్రమం నిర్వహించారు. యువనేత నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు దేశం చేస్తుంది రావణ దహనం మనం చేద్దాం జగనాసుర దహనం అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి 7గంటలకు సైకో పోవాలని రాసిన పత్రాలను దహనం చేశారు. ఈసందర్భంగా భూమా బ్రహ్మానం దరెడ్డి మాట్లాడుతూ చేయని నేరానికి చంద్రబాబునా యుడు 46రోజులుగా జైల్లో మగ్గుతున్నాడని పేర్కొన్నారు. 74సంవత్సరాల వృద్ధుడన్న కనీస ఇంగిత జ్ఞానం లేకుండా ముఖ్య మంత్రి సైకోలా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తలు భగ్గుమంటున్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో 165సీట్లు టీడీపీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపిం చుకునేందుకు ప్రజలు తహతహలాడుతున్నారని ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాటం చేస్తామన్నారు. కేసులకు ఎవరు భయపడరన్నారు. సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ కొట్టేసిన అనంతరం చంద్రబాబునా యుడు తిరిగి ప్రజల్లోకి వచ్చి ప్రజల అభిమానాన్ని సంపాదించి ఎన్నిక ల్లో గెలుపొందుతారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా నిలబడిన నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిరంతరం పోరాటం చేస్తామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా విజయదశమి ఉత్సవాలు

**- కన్నుల పండువగా దహనోత్సవం**
**- జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన మైదానం**
**- పండగలు సమైక్యతకు ప్రతిబింబాలు**
**- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**





**ఆదోనిటౌన్, అక్టోబర్24, ప్రభాతవార్త ;** దసరా పండగను పురస్కరించుకుని తొమ్మిది రోజులపాటు దేవీ శరన్నవ రాత్రుల ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 10వ రోజు సోమవారం విజయదశమి వేడుకలను ఆదోని పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ మైదానంలో, ఫారెస్ట్‌లైన్ అంబాభవాన ఆలయ ఆవరణలో రావణకుంభకర్ణ దహనోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అలాగే కిలిచినపేట అంబాభవానీ ఆలయం వద్ద రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం దాదాపు వంద అడుగుల దూరంలో ప్రత్యేక వేదిక వద్ద ఏర్పాటు చేసిన రామబాణాన్ని దసరా శరన్నవరాత్రోత్సవాల ఉత్సవకమిటీ పెద్దలు, పట్టణ ప్రముఖులతో కలిసి వెలిగించారు. దీంతో రావణ, కుంభకర్ణ విగ్రహాలు నిమిషాల వ్యవధిలో దగ్ధమయ్యాయి. ఈ సందర్భంగా పలు రంగులు, విరజిమ్మే బాణాలు, ఒక్కసారిగా పెద్దశబ్దాలతో పేలడం చూపరులకు కనువిందు కలిగించాయి. మైదానమంతా జై శ్రీంమ్‌నామస్మరణతో హోరెత్తింది. మున్సిపల్ మైదానంలో దసరా శరన్నవరాత్రోత్సవాల కమిటీ వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులకు మంత్రముగ్దులను చేశాయి. మహిషాసుర సంహారం నాటిక, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు తిలకించిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వారికి ప్రోత్సాహక బహుమతులను అందించారు. అంతకముందు రావణకుంభకర్ణ దహనోత్సవానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌రెడ్డితో పాటు పూజారి గురురాజ ఆచారి పూజలు చేశారు. అనంతరం వంద అడుగుల దూరంలో నిప్పంటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రముఖులు, ఉత్సవకమిటీ సభ్యులు చంద్రకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, విట్టా రమేష్, విక్రమ్, రామలింగయ్యయాదవ్, నకేతాశ్యామ్, దస్తగిరి, హెగ్గటి ప్రతాప్, ఎండి బసవేశ్వరస్వామి, సాయిప్రసాద్, నాగరాజుగౌడ్, శ్రీనివాస ఆచారి, రాము, డీయస్పీ శివనారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

**- పండగలు సమైక్యతకు ప్రతిబింబాలు ; ఎమ్మెల్యే**

సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండగలు సమైక్యతకు ప్రతిబింబాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ మైదానంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. యేడాదికొకసారి వేలాది మంది ఒకే చోటుకు చేరుకొని పండగ శుభాకాంక్షలు చెప్పుకోవడం తనకెంతో ఆనందం కలిగిస్తోందన్నారు. ఉత్సవాల్లో అన్నివర్గాలవారు పాల్గొనడంతో ప్రజల మధ్య సమైక్యత బలపడుతుందన్నారు. తాను ప్రజల మనిషేనని, ఎప్పుడు ఏ అవసరం ఉన్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు. అనంతరం పట్టణంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువుదీరిన అమ్మవార్ల నిమజ్జనోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగింది. పట్టణంలో 22 చోట్ల ఆయా వీధుల్లో ఆయా ఆలయాల్లో కొన్ని ప్రత్యేకంగా కొలువుదీరిన అమ్మవార్లను పురవీధులగుండా ఊరేగించారు. చిన్నహరివాణం సమీపంలోని వినాయకఘాట్ వద్ద అమ్మవారి విగ్రహాలకు నిమజ్జనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవకమిటీ సభ్యులు, స్వకుళసాలె సమాజ్ సంఘం సభ్యులు, ఆయా కాలనీ మండప నిర్వాహకులు పాల్గొన్నారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ బందోబస్తులో సీఐలు విక్రమసింహా, శ్రీనివాసనాయక్, నరసింహరాజు, ఎస్ఐలు విజయలక్ష్మి, చిన్న పీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## సంప్రదాయంగా దసరా పర్వదిన వేడుకలు

**- డిఎస్పీ శ్రీనివాసరావు**



**ఆత్మకూరు అక్టోబర్24, ప్రభాతవార్త:** దసరా పర్వదినం సందర్భంగా ఆయుద పూజలో పాల్గోన్న ఆత్మకూరు సబ్ డివిజన్ పోలీసు అధికారి శ్రీనివాసరావు సంప్రదాయంగా పట్టువస్త్రాలు ధరించి రాయలసీమలో పోలీసులందరికి ఆదర్శంగా నిలచిన ఆత్మకూరు పోలీసుల అని చెప్పవచ్చు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఉదయం 10గంటల సమయంలో ఆయుదపూజ ప్రారంభించారు. ఈ పూజలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఎస్ఐలు క్రిష్ణమూర్తి, వెంకటనారాయణరెడ్డిలు పాల్గోన్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ 9 రోజుల పాటు దసరా నవరాత్రులు ఉత్సవాలను చేస్తూ దేశం అంతట సంప్రదాయంగా జరుపుకునే దసరా పర్వదిన వేడుకలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు రైతులు, ఇతర సామాజిక వేత్తలు పలువురు ప్రజానీకం ఆయుఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు నేరచరిత్రపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుశాఖ లక్ష్యమని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో పట్టు వస్త్రాలతో దసరా పండుగ పర్వదినాని పురష్కరించుకోవడంతో నాతోటి సిబ్బందికి ఎంతో ఆనందను కలిగించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకటరమణ, శ్రీనివాసులు, నాయక్, శివరామ్, హోంగార్డు అమీర్, రామారావు, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## స్కూటర్‌ను ఢీకొన్న కారు..ఇద్దరికి గాయాలు





**మంత్రాలయం, అక్టోబర్ 24, ప్రభాత వార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకుగాయాలయ్యాయి. వివరాల మేరకు రాయచూరు పట్టణానికి చెందిన ఉదయ్‌కిరణ్, అనిల్‌కుమార్ అనే ఇద్దరు యువకులు మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై స్కూటర్‌లో మంత్రాలయం వెళుతున్నారు. అదేవిధంగా బెంగళూరు పట్టణానికి చెందిర శ్రీనివాసమూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకొని కారులో మాధవరం మీదుగా బెంళూరుకు వెళుతుండగా అకస్మాత్తుగా కారుటైరు పేలిపోవడంతో ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను కారు బలంగా ఢీకొంది. ఈ స ంఘటనలో స్కూటర్ నుజ్జునుజ్జయింది. కారు అదుపుతప్పి పక్కనున్న పొలంలోకి దూసుకెళ్ళింది. స్కూటర్‌పై ఉన్న ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గాయపడ్డ యువకులను మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు, కారు ఓనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపారు.

## పెళ్లి పేరుతో బురిడీ కొట్టించిన కిలాడీ లేడీ..!

**:- రూ.3లక్షలు ఎదురుకట్నం ఇచ్చి పెళ్లి చేసుకున్న నాగలాపురం వాసి**
**:- పెళ్లయిన రెండ్రోజులకే రూ.4లక్షలు నగదు, 3తులాల బంగారంతో జంప్**



**పెద్దకడుబూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** పెళ్లి పేరుతో భర్తను బురిడీ కొట్టించిన సంఘటన పెద్దకడుబూరు మండలం నాగలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితుడి బంధువులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తి పెళ్లి సంబంధాల కోసం అమ్మాయిలను ఎంత వెతికినా సంబంధం కుదరకపోవడంతో ఒక మ్యారేజీ బ్రోకర్ ద్వారా విజయవాడకు చెందిన లక్ష్మి అనే మహిళకు రూ.3లక్షలు ఎదురుకట్నం ఇచ్చి సంబంధం కుదిరించుకున్నాడు. అమ్మాయి బాగుంది డబ్బుపోతే పర్వాలేదు పెళ్లి చేసుకుందామని భాస్కర్‌రెడ్డి భావించాడు. ఒకేరోజు పెళ్లి అయిపోవాలని మహిళ చెప్పడంతో దీనికి ఒప్పుకున్న భాస్కర్‌రెడ్డి ఈ నెల 18న ఒక్కరోజులోనే పందిరి వేసి అదేరోజు ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామపెద్దలు, గ్రామస్తులు, బంధువుల సమక్షంలో లక్ష్మి, భాస్కర్‌రెడ్డిలు వివాహం చేసుకున్నారు. మరుసటిరోజే విజయవాడలో తన ఫ్రెండ్‌కు బాగోలేదని అర్జెంట్‌గా డబ్బు ఇవ్వాలని భర్తను ఒప్పించి ఇద్దరు విజయవాడకు వెళ్లారు. విజయవాడ బస్టాండ్‌లో భాస్కర్‌రెడ్డితో ఎదురుకట్నం తీసుకున్న రూ.3లక్షలు కాక మరో రూ.1లక్ష నగదు, 3తులాల బంగారం తీసుకుని 10ని॥ల్లో డ్రస్‌చేంజ్ చేసుకుని వస్తానని చెప్పి కిలాడీ లేడీ భర్తను బురిడీ కొట్టించింది. ఎంతసేపటికీ భార్య బయటకు రాకపోవడంతో చుట్టుపక్కల అంతా వెతికినా ఆచూకీ కనపడలేదు. తాను మోసపోయానని భావించిన భాస్కర్‌రెడ్డి తన భాదను ఎవరికి చెప్పాలో తెలియక గత్యంతరం లేని పరిస్థితిలో విజయవాడలో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముక్కు, మొహం, ఇల్లు, వాకిలి తెలియకుండ ఒక మహిళను ఉన్నట్లుండి గ్రామానికి తీసుకొచ్చి పెళ్లి చేసుకోవడం అది కూడా అమ్మాయి వెంట ఎవ్వరు రానప్పుడే అనుమానించాల్సి ఉండేదని అలాకాకుండ తొందరపాటు చర్యతో పెళ్లి చేసుకోవడం వల్లే మహిళ మోసం చేసిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. వారం వ్యవధిలోనే పెళ్లి పేరుతో అమాయకుడైన భాస్కర్‌రెడ్డిని రూ.5లక్షలు టోకరా వేసి పారారైన మహిళను కటకటాల్లోకి పంపాలని అప్పుడే మరొకరు మోసపోకుండ ఉంటారని గ్రామస్తులు వాపోతున్నారు. జరిగిన సంఘటనపై జిల్లా పోలీస్ అధికారులు స్పందించి విజయవాడకు ప్రత్యేక పోలీస్‌టీంను పంపి భాదితుడికి న్యాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అసాంఘీక కార్యకలాపాలపై ఎస్పీ ఉక్కుపాదం

**-చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఉపేక్షించం**
**-తప్పుచేస్తే పిడియాకు కేసు నమోదు -నేరాళ్ళకు చెక్**
**-మార్పురాకపోతే కడప సెంట్రల్ జైలుకే**



**నంద్యాల క్రైం, అక్టోబరు 24, ప్రభాతవార్తః** నేరగాళ్ళ ప్రక్రియ దినదినగండంగా మారింది. తరచు దొంగతనాలు, హత్యలు, రౌడీయిజంకు పాల్పడడం నేరగాళ్ల వృత్తిగా ఎంచుకొని సమాజానికి ప్రమాదంగా మారారు. జల్సాలకు అలవాటుపడి దారుణ సంఘటనలకు చేరువయ్యారు. జిల్లా కేంద్రమైన తరువాత జిల్లా ఎస్పీ రఘు వీర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి దొంగతనాలు, హత్యలు, దారిదోపిడి చేసే దొంగలపై ఉక్కుపాదం మోపారు. కాకీలు అంటే నేరప్రక్రియ గాళ్ళకు తడపుట్టింది. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే నేరస్థుల్లో భయాందోళన కలిగింది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చట్టం తన పనితాను చేసుకుపోతుందని హెచ్చరికలు. జనజీవనానికి అటంకాలు కలిగిస్తే సహించేది లేదని ఎస్పీ హెచ్చరికలు జారీచేశారు. ప్రజల మాన ధనాలను కాపాడేది రక్షకబటులే. సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే నేరగాళ్లపై ఎస్పీ చెక్‌పెట్టారు. ప్రవర్తనలో మార్పురాకపోతే కడప సెంట్రల్ జైలుకే. నిరంతరం గుండా, బుల్లెట్‌లెగ్గర్ కార్యకలాపాలకు, ఇతర పార్టీ నేరాలకు సంబంధించి క్రిమినల్ నేరాలకు పాల్పడుతున్న నల్లబోతుల నాగప్ప అలియాస్ రాజు, శివారెడ్డి తండ్రి అంజనేయులు మహానంది మండలం బుచ్చమ్మతోట అనే నిందితుడు కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, ప్రకాశం జిల్లాతో పాటు కర్నాటక రాష్ట్రంలో కూడ వందకు పైగా ఇళ్ళల్లో దొంగతనాలు, ముప్పై గుడిసెల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. 12 కేసుల్లో నేరం నిరూపన అయింది. శిక్ష అనుభవించి జైలు నుంచి బయటకు వచ్చారు. అతనిలో ఎలాంటి మార్పు రాలేదు రెండు నెలల క్రితం శిరివెళ్ల మండలం వెంకటాపురం గ్రామంలో శివాలంలో, మహాదేవపురం గ్రామ పరిధిలోని సర్వలక్ష్మీనరసింహాస్వామి దేవాలయం హుండిలను పగలగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. అప్పట్లో నంద్యాల తాలూక పిఎస్ పరిధిలోని దేవాలయాల్లో కూడ దొంగతనాలు చేశారు. నిందితుని మనోభావాలు దెబ్బతీస్తు జైలుపాలయ్యారు. ప్రవర్తనలో ఎలాంటి మార్పురాలేదు. జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టరు ప్రతిపాదనలు పంపగా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పిడియాక్టు ఉత్తర్వులు జారీచేశారు. శిరివెళ్ళ ఎస్ఐ అదుపులోకి తీసుకొని కడప సెంట్రల్‌జైలుకు తరలించారు. జిల్లా శిక్షార్హులైన నిందితుల వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు.

## జగనాసురుడి పాలన అంతమే లక్ష్యంగా కలిసి పోరాడుదాం..

**- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ**



**ఆదోని రూరల్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** జగనాసురుడి పాలన అంతమే లక్ష్యంగా కలిసి పోరాడుదామని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మనం చేద్దాం జగనాసుర దహన కార్యక్రమానికి పిలుపునివ్వడంతో మంగళవారం మండగిరి పంచాయతీలో గుడిసె కృష్ణమ్మను ఆమె నివాసంలో పట్టణ త్రీటౌన్ ఎస్ఐ, పోలీస్ సిబ్బందితో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ మేము చట్టాన్ని ఎక్కడ ఉల్లంఘించలేదని మీరు కావాలని మా తెదేపా నాయకులు చేయనున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విజయదశమి మంచిని సాధించబోయే విజయానికి సంకేతం విజయదశమి సంబరం అని, చెడుకు పోయే కాలం దగ్గర పడటం దసరా సందేశమని ఆమె అన్నారు. ప్రజలను అష్టకష్టాలు పెడుతున్న జగనాసురుడి పాలన అంతమే లక్ష్యంగా అంతా కలిసి పోరాడుదామని అదే మన రాష్ట్రానికి అసలు సిసలు విజయం తెచ్చే విజయదశమి అని ఆమె పేర్కొంటూ అందరికి దసరా శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, తెదేపా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రామకృష్ణ, మురళీ, నాయకులు పాల్గొన్నారు.

## మిడుతూరులో వైభవంగా శరనన్వరాత్రుల వసంతోత్సవం



**మిడుతూరు, అక్టోబర్24, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో విజయదశమి దసరా పండగ శరన్నవరాత్రులను పురస్కరించుకుని ముగింఉ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో వసంతోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. విజయదశమి మొదటిరోజు నుంచి దుర్గా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు చేశరు. శరన్నవరాత్రుల్లో భాగంగా దేవాలయంలో వివిధ రూపాల్లో దుర్గామాత ప్రతిమలను వేదికపై కొలువు చేశారు. ప్రతిరోజూ దేవాలయంలో సంస్కృత కార్యక్రమాలు, భరతనాట్యం, బుర్రకథలు, భజన వంటి ప్రత్యేక కార్యక్రమాలను చేప్టి భక్తులను అలంరించారు. దేవాలయ కార్యక్రమాలను సహకరించిన వారిని సన్మానించారు. మంగళవారం విజయదశమి శరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా దేవాలయం నుంచి నవదుర్గమాతల ప్రతిమలను మహిళలు చేత పట్టుకోగా గ్రామంలోని మాధవీధుల్లో ఊరేగింపుగా తిరిగి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని వసంతోత్సవ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకున్నారు. దీంతో వీధుల్ల వసంతోత్సవ కార్యక్రమం పండగ వాతావరణం లెఎకొంది. దేవాలయంలో విజయదశమి నుంచి ముగింపురోజు వరకు దేవాలయంలో దుర్గామాత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి విశేష పూజలకు, భోజన వసతులకు సహకరించిన దాతల కుతోటి భక్తులకు ముఖ్యంగా మహిళా భక్తులకు కృతజ్ఞతలు తెలియజే స్తున్నట్లు చ్మైన్ భూమా కృష్ణమోహన్ చెప్పారు. కమిటీ సభ్యులు దొంతు కృష్ణమూర్తి, దొంతు పరమయ్య, సత్యమయ్య, కటకం వెంకటేశ్వర్లు, రోశ య్య, నారాయణశెటిట , రమణయ్యశెట్టి, ఎల్ల సుబ్బయ్య, కాశీ, వేణుగోపా లశెట్టి మలకసీమ పులాలప్రెడ్డి, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నేడే పాఠశాలల పున: ప్రారంభం

**నంద్యాల విద్య, అక్టోబరు 24, ప్రభాతవార్త:** దసరా సెలవులు అనంతరం పాఠశాలలు బుధవారం నుండి పున: ప్రారంభం అవుతాయని డీఈఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలన్నింటికి ఇది వర్తిస్తుందని ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. బుధవారం నుండి పాఠశాల కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయని ప్రధానోపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలి. మధ్యాహ్న భోజన పథకంతో సహా అన్ని పథకాలు సక్రమంగా అమలు జరగాలని డీఈఓ ఆదేశించారు. పాఠశాలలో తరగతి గదులన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, తాగునీటి వసతి, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలి. విద్యార్థులందరూ పాఠశాలకు హాజరై విధంగా చూడాలని ఉపాధ్యాయులను డీఈఓ ఆదేశించారు.